RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:67 WEDNESDAY,AUGUST 5,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :67 బుధవారం , ఆగష్టు 5, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



# అక్కడకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారు?




- బీఆర్ఎస్‌కు క్షుద్రపూజలు చేయడం అలవాటని టీపీసీసీ చీఫ్ ఆరోపణ
- మాజీ మంత్రి హరీశ్ రావు ఆలయాల పర్యటనలపై ప్రశ్నలు
- జూన్ 2, జులై 23 తేదీల్లో హరీశ్ ఎక్కడున్నారో చెప్పాలని డిమాండ్
- పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని పట్టించుకోలేదన్న మహేష్ గౌడ్
- తెలంగాణ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణ చెప్పాలని వ్యాఖ్య

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీకి క్షుద్రపూజలు చేయడం ఒక అలవాటు గా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఇటీవల కొన్ని ఆలయాలను సందర్శించడంపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. హైదరాబాద్‌లోని గాంధీ మిగతా2లో

## సెప్టెంబర్ 1 నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ఇంటర్నెట్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. మిగతా2లో

## జనసేనలోకి ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన ఏవీ రంగనాథ్





- రాజకీయాల్లోకి వస్తాననే ప్రచారంలో నిజం లేదన్న ఏవీ రంగనాథ్
- పవన్ కల్యాణ్ చెరువు భూమిని ఆక్రమించలేదని స్పష్టీకరణ
- చిరంజీవి కుటుంబంతో 20 ఏళ్లుగా పరిచయం ఉందని వెల్లడి
- ఆయనను హైడ్రా కమిషనర్‌గా తొలగించాలని హైకోర్టు ఆదేశాలు

**పవన్ భూవివాదం పై వివరణ**

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై దాడులు



**25 టన్నులకు పైగా సరుకు స్వాధీనం**

-13 మసాలా తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేశామన్న సజ్జనార్ ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ రంగులు ఉపయోగిస్తున్నారని వెల్లడి -కల్తీరాయుళ్లపై ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



## హిట్లర్ ఆదర్శంతో రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారు

హైడ్రా అనేది పేదలను భయభ్రాంతులకు గురి చేసే సంస్థ అన్న ఈటల

పేదల నివాసాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని మండిపాటు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 'హైడ్రా'పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిం చారు. హైడ్రా అనేది పేదల ఇళ్లను కూలగొట్టి, ప్రజలను భయభ్రాంతు లకు గురిచేసే ఒక మిగతా2లో



## ప్రభుత్వ ధాన్యం మళ్లిస్తే క్రిమినల్ కేసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో కస్టమ్ మిల్లింగ్ బియ్యం బకాయిలు పడి, ప్రభుత్వ ధాన్యాన్ని మళ్లించిన డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపడానికి సిద్ధమైంది. సచివాలయంలో పౌరసరఫరాల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 2లో

## ఇంటి నుంచే ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.. ఎలాగంటే..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా డిజిటల్ చేసింది. వాట్సాప్, మీ సేవ వెబ్‌సైట్, హెల్ప్‌డెస్క్‌ల ద్వారా సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పాటు, అర్హతలు, చివరి తేదీ, హెల్ప్‌లైన్ నంబర్లను కూడా ప్రకటించింది. హైదరాబాద్ అర్బన్ అగ్లోమరేషన్ పరిధిలో దరఖాస్తులకు 2026 ఆగస్టు 10 వరకు గడువు ఉంది ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరువ చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తోంది. మిగతా2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు: చార్జ్‌షీట్ పై ఎస్ఐటీ కసరత్తు.. కీలక పరిణామాలు..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

తెలంగాణలో తీవ్ర సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం చర్యల ను వేగ వంతం చేసింది. ఈ కేసు దర్యాప్తు తుది దశకు చేరు కోవడంతో త్వరలోనే నివేదిక/చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు ఎస్ఐటీ సమాయత్తమ వుతున్నట్లు సమాచారం. మిగతా2లో



## తెలంగాణలోని రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. ప్రత్యేక రైళ్లు వచ్చేశాయి.. ఈ రూట్లో వెళ్లేవారికి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

తెలంగాణలోని రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్. దక్షిణ మధ్య రైల్వే మరికొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వీటిని పొడిగించినట్లు ప్రకటించింది. ఈ ట్రైన్ల టైమింగ్స్, ఎక్కడి నుంచి ఎక్కడి వరకకు వెళతాయి అనే విషయాలు ఇప్పుడు చూద్దాం ప్రయాణికులకు రైల్వేశాఖ మరో శుభవార్త అందించింది.



2లో

# అక్కడకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారు?

బీఆర్ఎస్ పార్టీకి క్షుద్రపూజలు చేయడం ఒక అలవాటుగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఇటీవల కొన్ని ఆలయాలను సందర్శించడంపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్ గౌడ్ మాట్లాడారు. జూన్ 2న తిరుచ్చి, జులై 23న శివమొగ్గకు హరీశ్ రావు ఎందుకు వెళ్లారని ఆయన నిలదీశారు. ఆయా తేదీల్లో హరీశ్ రావు ఎక్కడ ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలకు సంబంధించి తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని మహేశ్ గౌడ్ వెల్లడించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ తెలంగాణకు చేసిందేమీ లేదని, అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల నమ్మకాన్ని బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. చేసిన తప్పులకు గాను బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ 1 నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ఇంటర్నెట్

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ (ఎ-వాఔాచీ) నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

# జనసేనలోకి ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన ఏవీ రంగనాథ్..

తాను రాజకీయాల్లోకి వస్తున్నానంటూ గత కొంతకాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫుల్‌స్టాప్ పెట్టారు. తన ఉద్యోగాన్ని ప్రశాంతంగా చేసుకోనివ్వాలని కోరుతూ, జనసేన పార్టీలో చేరతాననే వార్తలను ఆయన కొట్టిపారేశారు. ఇటీవల 'రా టాక్స్ విత్ వీకే' అనే యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు కీలక విషయాలపై స్పష్టత ఇచ్చారు. పవన్ కల్యాణ్‌కు సంబంధించిన కోడి చెరువు భూ వివాదం, తనపై వెలువడిన కోర్టు ధిక్కరణ ఆరోపణలపైనా ఆయన వివరణ ఇచ్చారు. "నాకు మెగాస్టార్ చిరంజీవి గారి కుటుంబంతో గత 20 ఏళ్లుగా మంచి పరిచయం ఉంది. పవన్ కల్యాణ్ గారితో కూడా సాన్నిహిత్యం ఉంది. అంతమాత్రానికే నేను ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేన పార్టీ నుంచి ఎమ్మెల్యేగానో, ఎంపీగానో పోటీ చేస్తానని ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ జనసేన ఇన్‌చార్జ్‌గానూ నన్నే నియమిస్తారని సోషల్ మీడియాలో రాస్తున్నారు. దయచేసి నా ఉద్యోగం నన్ను చేసుకోనివ్వండి. రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనే నాకు లేదు" అని రంగనాథ్ స్పష్టం చేశారు.

**పవన్ భూమి వివాదంపై వివరణ**

గండిపేట సమీపంలోని జన్వాడలో ఉన్న పవన్ కల్యాణ్ భూమిపై చెలరేగిన వివాదంపై రంగనాథ్ సాంకేతిక అంశాలను వివరించారు. కోడికుంట చెరువు వద్ద ఉన్న ఈ భూమి విషయంలో వాస్తవాలను ఆయన వెల్లడించారు. "పవన్ కల్యాణ్ 2014లో నలుగురు రైతుల నుంచి సుమారు 10 ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేశారు. ఆ తర్వాత 2015-16లో చెరువుకు ప్రిలిమినరీ నోటిఫికేషన్, 2023లో ఫైనల్ నోటిఫికేషన్ జారీ అయింది. చాలా మంది కబ్జాదారులు చెరువులను మట్టితో పూడ్చి నిర్మాణాలు చేపడతారు. కానీ, ఈ భూమి విషయంలో అలా జరగలేదు. భూమి సహజ స్వరూపం ఏమాత్రం మారలేదు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగలేదు," అని రంగనాథ్ వివరించారు. అయితే, ఒక సాంకేతిక ఉల్లంఘన జరిగిందని ఆయన అంగీకరించారు. "చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం పరిధిలోకి వచ్చేలా ఫెన్సింగ్ వేశారు. ఇది నీటి ప్రవాహాన్ని ఆపకపోయినా, నిబంధనల ప్రకారం తప్పు. అందుకే ఆ ఫెన్సింగ్‌ను తొలగించాలని సూచించాం. ఇలాంటి పట్టా భూములు వేల సంఖ్యలో ఉన్నాయి. సోషల్ మీడియా ఒత్తిళ్లకు తలొగ్గకుండా, అన్ని కేసుల్లో ఒకేలా వ్యవహరిస్తాం," అని స్పష్టం చేశారు. చెరువుల్లోని పట్టా భూములను ఎవరైనా కొనుగోలు చేయవచ్చు, అమ్ముకోవచ్చు" అని రంగనాథ్ వివరించారు. ఇదిలా ఉండగా.. ఏవీ రంగనాథ్‌పై దాఖలైన పలు కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి కూల్చివేతలు చేపట్టారని మండిపడింది. ఈ క్రమంలో ఆయన్ను వెంటనే హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. అయితే, హైకోర్టు ఆదేశాలపై న్యాయపోరాటం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది.

# ఇంటి నుంచే ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.. ఎలాగంటే..

హైదరాబాద్ అర్బన్ అగ్లోమరేషన్ పరిధిలో దరఖాస్తులకు 2026 ఆగస్టు 10 వరకు గడువు ఉంది ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి చేరువ చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తోంది.దరఖాస్తు ప్రక్రియను పూర్తిగా సరళీకృతం చేస్తూ, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా మొబైల్ ఫోన్ ద్వారానే నమోదు చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. అంతేకాదు, దరఖాస్తు విధానం నుంచి అర్హతలు, నిర్మాణ వివరాలు, సందేహాల నివృత్తి వరకు అన్ని అంశాలను సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలకు చేరవేస్తోంది. గతంలో ప్రభుత్వ గృహ పథకాలకు దరఖాస్తు చేయాలంటే పలు ధ్రువీకరణ పత్రాలు, కార్యాలయాల సందర్శనలు తప్పనిసరిగా ఉండేవి. ప్రస్తుతం ఆ ఇబ్బందులను తగ్గిస్తూ, అర్హులు తమ మొబైల్ నుంచే దరఖాస్తు పూర్తి చేసుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. స్మార్ట్‌ఫోన్ లేని వారి కోసం మీ సేవ కేంద్రాలు, కలెక్టరేట్లలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశారుట్సాప్ ద్వారా 80969 58096 నంబర్‌కు అవసరమైన వివరాలు పంపించి దరఖాస్తు చేసుకోవచ్చు. meeseva.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉంది. దరఖాస్తు ప్రక్రియను దశలవారీగా వివరించే వీడియోలను అధికారిక సోషల్ మీడియా వేదికల్లో అందుబాటులో ఉంచారు. ఇల్లు నిర్మాణ విస్తీర్ణం, కార్పెట్ ఏరియా వంటి వివరాలను కూడా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. దరఖాస్తుదారుల సందేహాలను వెంటనే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్లను అందుబాటులో ఉంచింది. టోల్ ఫ్రీ నంబర్: 1800 599 5991, సాధారణ సమాచారం కోసం: 040-24603572 కాల్ చేయవచ్చు. ఫోన్ కాల్స్‌తో పాటు సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రశ్నలకు కూడా అధికారులు వీడియోల రూపంలో సమాధానాలు ఇస్తూ ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వ్యక్తులను నమ్మవద్దని ప్రభుత్వం హెచ్చరిస్తోంది. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, ఎలాంటి మధ్యవర్తులకు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తోంది. హైదరాబాద్ అర్బన్ అగ్లోమరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు సమర్పించేందుకు 2026 ఆగస్టు 10 చివరి తేదీగా నిర్ణయించారు. అర్హులైన వారు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హతలు విషయానికి వస్తే.. తెలంగాణ రాష్ట్రానికి శాశ్వత నివాసితులై ఉండాలి. సొంత పక్కా ఇల్లు లేని పేద లేదా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రాధాన్యం ఉంటుంది. కుటుంబ సభ్యుల పేరుపై పక్కా ఇల్లు ఉండకూడదు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండటం లేదా పేదరిక పరిస్థితిలో ఉండటం అవసరం. ప్రజాపాలన సర్వే లేదా స్థానిక ఇందిరమ్మ కమిటీ ద్వారా అర్హులుగా గుర్తింపు పొందిన వారికే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది

## తెలంగాణలోని రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. ప్రత్యేక రైళ్లు వచ్చేశాయి.. ఈ రూట్లో వెళ్లేవారికి..

ఈ ట్రైన్ల టైమింగ్స్, ఎక్కడి నుంచి ఎక్కడి వరకకు వెళతాయి అనే విషయాలు ఇప్పుడు చూద్దాంప్రయాణికులకు రైల్వేశాఖ మరో శుభవార్త అందించింది. ప్రయాణికుల రద్దీని పరిగణలోకి తీసుకుని ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతోంది. రద్దీ ఎక్కువగా ఉండే మార్గాల్లో స్పెషల్ ట్రైన్లను తీసుకొస్తుంది. అందులో భాగంగా తాజాగా మరికొన్ని ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆగస్ట్ 4వ తేదీన ప్రకటన విడుదల చేసింది. ప్రయాణికుల రద్దీ కారణంగా ఈ రైళ్లను మరికొన్ని రోజుల పాటు పొడిగిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక రైళ్ల వివరాలు ఒకసారి చూద్దాం.హైదరాబాద్-గోరఖ్‌పూర్(07075) ప్రత్యేక రైలును సెప్టెంబర్ 4వ తేదీ నుంచి 25వ తేదీ వరకు అందుబాటులో ఉండనుంది. ప్రతీ శుక్రవారం ఇది అందుబాటులో ఉంటుంది. ఈ రైలు 21.00 గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరుతుంది. ఇక గోరఖ్ పూర్-హైదరాబాద్(07076) స్పెషల్ రైలు సెప్టెంబర్ 6 నుంచి 27వ తేదీ వరకు సర్వీసులు అందించనుంది. ఇది ప్రతీ ఆదివారం అందుబాటులో ఉంటు ంది. 8.30 గంటలకు గోరఖ్‌పూర్‌లో బయల్దేరుతుంది. ఈ రైలు సికింద్రాబాద్, కాజీపేట్, పెద్దపల్లి, మంచిర్యాల, నాగ్ పూర్, భోపాల్, కాన్పూర్ సెంట్రల్, లక్నో మీదుగా గోరఖ్ పూర్‌కు చేరుకుంటుంది. తెలంగాణలోని రైల్వే ప్రయాణికులకు ఈ రైళ్లు ఎంతో ఉపయోగపడనున్నాయి. తెలంగాణ నుంచి బయల్దేరి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మీదుగా యూపీకి చేరుకుంటుంది.

# హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన..

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణలో వర్షాలు విరామం లేకుండా కురుస్తున్నాయి. వీటి ప్రభావంతో నేడు హైదరాబాద్ నగరం వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు నగర ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆకాశం రోజంతా మేఘావృతమై ఉంటుందని, పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నిన్న హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వర్షం ముంచెత్తింది. గడిచిన 24 గంటల్లో కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 18.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా... వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రోడ్లపైకి వస్తున్న వాహనదారులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# హైదరాబాద్‌లో కల్తీ మసాలాల తయారీ కేంద్రాలపై దాడులు

భాగ్యనగరంలో కల్తీ మసాలా తయారీ కేంద్రాలే లక్ష్యంగా ఎ-ఖీూూ బృందాలు మెరుపు దాడులు నిర్వహించినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 13 మసాలా వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఈ సోదాల్లో 25 టన్నులకు పైగా కల్తీ మసాలాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. మైలార్‌దేవ్‌పల్లి, బాలాపూర్ పోలీస్ స్టేషన్లలో ఇప్పటివరకు మూడు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. తనిఖీల్లో వాము, జీలకర్ర, లవంగం, షాజీరా, ఆవాలు వంటి నిత్యం వాడే మసాలా దినుసుల్లో తీవ్రస్థాయిలో కల్తీ జరుగుతున్నట్లు గుర్తించామని సజ్జనార్ తెలిపారు. ఆకర్షణీయమైన మెరుపు, రంగు కోసం ఫ్యాబ్రిక్ డైలు, సింథటిక్ రంగులు, టాల్కమ్ పౌడర్, ఇండస్ట్రియల్ డైలు, రైస్ బ్రాన్ ఆయిల్‌ను వినియోగిస్తున్నారని వివరించారు. దాడుల సందర్భంగా సుమారు 89 టన్నుల ముడి పదార్థాలను సీజ్ చేసి, నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించామని తెలిపారు. కల్తీరాయుళ్లపై ఆహార భద్రత చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి రసాయనాలతో కూడిన కల్తీ మసాలాలు తీసుకోవడం వల్ల క్యాన్సర్, కాలేయం, మూత్రపిండాల వ్యాధులు, తీవ్రమైన అలర్జీలు, జీర్ణక్రియ సమస్యలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. ఎ-ఖీూూ బృందం ఏర్పడిన 140 రోజుల్లోనే 659 ప్రాంతాల్లో సోదాలు చేసి, 202 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని, మొత్తం 246 టన్నుల కల్తీ ఆహారాన్ని సీజ్ చేశామని వెల్లడించారు. నగరంలో కల్తీ ఆహారంపై ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# హిట్లర్ ఆదర్శంతో రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారు

'హైడ్రా'పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. హైడ్రా అనేది పేదల ఇళ్లను కూలగొట్టి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ఒక వేధింపుల సంస్థగా మారిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వానికి అధికారులను నియమించే విచక్షణాధికారం ఉండవచ్చు కానీ, పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేసే అధికారం మాత్రం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని హైడ్రాను స్థాపించారని ఈటల అన్నారు. నాడు హిట్లర్ ప్రజలను వేధించి తీవ్ర విధ్వంసం సృష్టిస్తే, నేడు రేవంత్ రెడ్డి హైడ్రా ద్వారా తెలంగాణ ప్రజలను అదే రీతిలో వేధిస్తున్నారని ఆరోపించారు. నలభై, యాభై ఏళ్ల క్రితం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చి చెరువులు, కాలువల పక్కన రెక్కల కష్టం మీద ఇళ్లు కట్టుకున్న పేదల నివాసాలను ఇప్పుడు నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కావాల్సిన బడా బాబులకు భూములు కట్టబెట్టడానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారిని బ్లాక్‌మెయిల్ చేయడానికే రేవంత్ రెడ్డి హైడ్రాను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారని ఈటల విమర్శించారు. ప్రస్తుతం నగరంలో హైడ్రా భయంతో ఇల్లు కొనడానికి కూడా ప్రజలు జంకుతున్నారని వ్యాఖ్యానించారు. రెవెన్యూ, మున్సిపల్, హోం శాఖల కంటే హైడ్రా ఒక సుప్రీం శాఖలా వ్యవహరిస్తోందని, ఆఖరికి కోర్టుల ఆదేశాలను కూడా లెక్క చేయడం లేదని ధ్వజమెత్తారు. అసలు ఈ సంస్థ సీఎం రేవంత్ రెడ్డి మాటైనా వింటుందో లేదో అనే అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు.

## ప్రభుత్వ ధాన్యం మళ్లిస్తే క్రిమినల్ కేసులు

సీఎంఆర్ ప్రక్రియలోని ప్రతి ధాన్యపు గింజ ప్రజల ఆస్తి అని, ప్రజాధనంతో పాటు ప్రభుత్వ ధాన్యాన్ని రికవరీ చేయడానికే తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. గత 10 నుంచి 12 ఏళ్ల కాలంలో జరిగిన సీఎంఆర్ కార్యకలాపాలపై సమగ్రమైన 'ప్రత్యేక ఆడిట్' నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. మిల్లుల వారీగా పక్కా ప్రణాళికతో, నిర్దిష్ట కాలపరిమితితో బకాయి ఉన్న బియ్యం, నగదు లేదా ధాన్యాన్ని రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు పాల్పడిన మిల్లర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడమే కాకుండా, బ్యాంకు గ్యారంటీలను నెరవేర్చి ఆస్తుల జప్తు ప్రక్రియను వేగవంతం చేయాలని, విజిలెన్స్ తనిఖీలను విస్తృతం చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో ధాన్యం మళ్లింపును నిరోధించడానికి ఎర్లీ వార్నింగ్ సిస్టమ్, క్యూఆర్ కోడ్ కలిగిన గన్నీ బ్యాగులు, వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ వంటి సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. సీఎంఆర్ నిబంధనలను మరింత కఠినతరం చేసేందుకు కసరత్తు జరుగుతోందన్నారు. అయితే నిజాయితీగా పనిచేసే మిల్లర్లకు ప్రభుత్వ సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. అదే సమయంలో రైతుల వద్ద నుంచి కనీస మద్దతు ధరకే (మీూ) ధాన్యం కొనుగోళ్లు, నేరుగా ఖాతాల్లోకి నగదు జమ (ఐడీ) ప్రక్రియలు ఎప్పటిలాగే పారదర్శకంగా సాగుతాయని మంత్రి స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు: చార్జ్‌షీట్ పై ఎస్ఐటీ కసరత్తు.. కీలక పరిణామాలు..!

**ఆగస్టు 15లోగా చార్జ్‌షీట్ దాఖలు?**

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ నెల 15 నాటికి ప్రాథమిక లేదా సమగ్ర చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేసేందుకు అధికారుల బృందం కసరత్తు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా సేకరించిన ఆధారాలు, సాక్ష్యాధారాలను క్రోడీకరిస్తూ చట్టపరమైన లోపాలు లేకుండా నివేదికను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

**600 మంది ప్రకటనలు.. కీలక చట్టాల కింద సెక్షన్లు**

ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఎస్ఐటీ ఇప్పటివరకు సుమారు 600 మందిని విచారించి వారి నుంచి స్టేట్‌మెంట్లను రికార్డ్ చేసింది. సేకరించిన సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాల ఆధారంగా టెలిగ్రాఫ్ యాక్ట్ సహా వివిధ కఠినమైన చట్టాల కింద అవసరమైన సెక్షన్లను చేర్చే యోచనలో అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన స్టేట్‌మెంట్ అంశంపైనా ఎస్ఐటీ నిపుణుల సలహాలు

# ఈవీఎం గోడౌన్ భద్రతను నిరంతరం పర్యవేక్షించాలి








-ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 4

కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెలా క్రమం తప్పకుండా గోడౌన్లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమైన అంశమని, అందుకు అనుగుణంగా అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం సీసీ కెమెరా నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్, భద్రతా పర్యవేక్షణ ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గోడౌన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకుండా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహించే భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ గోడౌన్‌లోకి అనుమతించరాదని ఆదేశించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఏవైనా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ పై ఆధారపడకుండా సొంతంగా పండ్లు పొందవచ్చు సర్పంచ్ రవికుమార్ ముదిరాజ్

ఓదెల ఆగస్టు 04 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఇంటింటికి పండ్ల మొక్కల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇంటింటికి పండ్ల మొక్కలు నాకడం వల్ల మార్కెట్ పై ఆధారపడకుండా నాణ్యమైన పండ్లను సొంతంగా పొందవచ్చని అంతేకాకుండా పండ్ల మొక్కలు పెంచడం వల్ల కాజా మరియు రసాయనాలు లేని పండ్లు దొరుకుతాయని పండ్ల మొక్కలు గాలిని శుద్ధిచేస్తాయి పర్యావరణాన్ని కాపాడుతాయి ఆర్థిక ప్రయోజనాలు అందిస్తాయని అన్నారు ఆరోగ్యం మరియు పోషకాహార ప్రయోజనాలు తాజా పండ్లు రాసాయనాలు కలపని స్వచ్ఛమైన పోషకాలు ఉన్న



పండ్లు నేరుగా చెట్టు నుండి కోసి తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతూ ఉంటుంది అన్నారు పండ్లలో విటమిన్లు మినరల్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పుష్కలంగా ఉంటాయి అవి ఆరోగ్యాన్ని కాపాడతాయని అన్నారు అంతేకాకుండా పర్యావరణాన్ని ప్రయోజనాలు గాలి శుద్ధి చేసే చెట్లు కార్బన్డయాక్సైడ్ ను పీల్చుకొని ఆక్సిజన్ విడుదల చేసి గాలిని శుభ్రపరుస్తాయని అంతేకాకుండా నీడను ఇచ్చి చల్లదనాన్ని పెంపొందిస్తాయని అన్నారు పండ్ల చెట్టు పరిసరాలను చల్లగా ఉంచుతాయని మరియు పక్షులకు ఆశ్రమం వస్తాయని ఆర్థిక మరియు ఇతర లాభాలను అదనపు ఆదాయం తో తోటల్లో పండ్ల మొక్కలు సాగు చేయడం ద్వారా మార్కెట్లో విక్రయించి మంచి ఆదాయం పొందవచ్చు అని కూడా పేర్కొన్నారు ఇంటి అవసరాల కోసం మార్కెట్ పై ఆధారపడకుండా సొంతంగా పండ్లు పొందవచ్చు అని మీరు ఏ రకమైన పనులు మొక్కలను మామిడి జామ నిమ్మ మొదలైనవి నాటాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్ ముదిరాజ్ తో పాటు కార్యదర్శి అమూల్య వార్డు సభ్యులు బండి రాజ్ కుమార్ శ్రీనివాస్ కందుల అనిత నీల ఆదిదేవుతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రమాద ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది









-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
-అంత్యక్రియలకు 25 వేలు నగదు రెండు కుటుంబాలకు 5 లక్షల చొప్పున ప్రభుత్వ పరిహారం ఇందిరమ్మ ఇళ్లు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం

జగిత్యాల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం ఒడ్డెర కాలనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరణించిన సంగతి తెలిసినప్పటి నుండి విద్యార్థుల అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు జగిత్యాల జిల్లా అధికారులను అప్రమత్తం చేస్తూ అడుగడుగునా బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. జగిత్యాల రూరల్ మండలం టీఆర్ నగర్ కి చెందిన సుశాంత్ 4వ తరగతి నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ కు చెందిన విష్ణు 5 వ తరగతి విద్యార్థులు మల్యాల ఎస్సీ హాస్టల్ లో ఉంటూ ఒడ్డెర కాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి సోమవారం మృతి చెందిన సంగతి తెలిసిందే. విద్యార్థుల మృతిపై మంత్రి లక్ష్మణ్ కుమార్ విచారం వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబంలో ఒకరికి అవుట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే విధానంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. అంతే కాకుండ తక్షణ సహాయం కింద ప్రభుత్వం తరఫున 25 వేల నగదు అందించడంతో పాటు మృతదేహాలను జగిత్యాల నుండి వారి ఇంటికి తరలించడానికి అవసరమైన అంబులెన్స్ ఖర్చులు కూడ ప్రభుత్వం ద్వారా ఇప్పించారు. మంత్రి అంతర్ రాష్ట్ర పర్యటనలో ఉన్నప్పటికీ అనుకూలంగా బాధిత కుటుంబాలను సహాయం అందించాలని అధికారులను అప్రమత్తం చేస్తు మంత్రి అడ్లూరి తీసుకున్న చర్యల పట్ల హర్షం వ్యక్తం అవుతోంది.

# నీటి నిల్వలు ఉంచకూడదు ఈవో ఆన్వర్ ఆలీ

ముధోల్:04ఆగస్టు(తెలంగాణ పత్రిక)

సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ప్రజలు నీటిని నిల్వ ఉంచరాదని ముధోల్ గ్రామపంచాయతీ ఈవో ఆన్వర్ ఆలీ అన్నారు. మంగవారం మండల కేంద్రంలోని వార్డులలో డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ కుండిల్లో,తొట్టెలు, టైర్లను నిల్వ నీటిని పారేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఇళ్ల పరిసరాల్లో మురుగు నీరు, నిల్వ నీరు ఉండటం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా, చికున్ గున్యా



వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త పాటించాలని అన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి కె. రమేష్



పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 4 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సహాయ ట్రెజరీ అధికారి (ఏటీఓ)గా విధులు నిర్వహిస్తున్న కె. రమేష్‌కు ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి (డీటీఓ)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించబడిన సందర్భంగా మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా ట్రెజరీ అధికారి కె. రమేష్ జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా ట్రెజరీ కార్యాలయ నిర్వహణ, ప్రభుత్వ ఆర్థిక లావాదేవీల నిర్వహణ, ప్రజలకు మెరుగైన సేవలందించే అంశాలపై స్వల్పంగా చర్చించారు.ద

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



తానూర్:04ఆగస్టు(తెలంగాణ పత్రిక)

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కొలూర్ గ్రామంలో సర్పంచ్ మాధవ్ రావ్ మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటి ఆవరణలో కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఆయన గ్రామస్తులకు సూచించారు. పచ్చదనం పెంపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం వార్డు సభ్యులు,( గామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదాం సిసి కెమెరాల పని తీరు భద్రత ఏర్పాట్లను

-పరిశీలించిన - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఆగష్టు 4 (తెలంగాణ పత్రిక):

సాధారణ తనిఖీలో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం రోజున జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదాం తనిఖీ చెసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోదాం లోని యంత్రాల భద్రత సిసి కెమెరాల పని తీరు సాంకేతిక పరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండ పటిష్టమైన భద్రత ఉండాలని నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

## బిడ్డకు శ్రేష్ఠమైన మొదటి పౌష్టిక ఆహారం తల్లి పాలు మాత్రమే సర్పంచ్ లక్ష్మీ



జగిత్యాల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా జగిత్యాల రూరల్ మండల్ వెల్దుర్తి గ్రామ సర్పంచ్ పల్లె లక్ష్మిరవి అధ్యక్షతలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తల్లి పాలు శ్రేష్ఠమైందని బిడ్డకు అందవలసిన పోషకాలు విటమిన్స్ పుష్కళంగా తల్లి పాలలోనే ఉంటాయని తప్పకుండ బిడ్డలకు తల్లి పాలు పట్టించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బందెల రాజశేఖర్ వార్డ్ మెంబెర్స్ లక్ష్మి రాజం బుజ్జమ్మ మహేష్ గౌడ్ మమత కార్యదర్శి మేరీశేషి కిరణ్ అంగన్వాడీ నీరజ గంగజమున ఆశ వర్కర్స్ మంజుల గంగజల కారోబార్ భరణి పీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ విఓ జల పాల్గొన్నారు.

# రాయికల్ లో ఎమ్మెల్యే పరామర్శ



రాయికల్ మండల ఆగుస్టు 4 (తెలంగాణ పత్రిక):

రాయికల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ల మ్యాకల కాంతారావు, నాయకులు మ్యాకల రమేష్ ల సోదరుడు మ్యాకల గంగాధర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు,పట్టణ అధ్యక్షులు వాసం రాజేందర్, సర్పంచ్ బెజ్జంకి మోహన్,నాయకులు గండ్ర అచ్యుతరావు,గన్నే రాజారెడ్డి, సుదవేణి మురళి,సింగని రమేష్, మహేందర్ బాబు, తంగేళ్ల రమేష్, మొఖిద్,తిరుపతి గౌడ్,నిమ్మల శేఖర్,విజయ్, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులపై సర్పంచులతో సమీక్షా సమావేశం



జగిత్యాల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల మండల్ ప్రత్యేక అధికారి ఆడెపు భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సర్పంచులకు పలు గ్రామీణ అభివృద్ధి సంక్షేమ పనుల కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రమాదేవి తహసీల్దార్ హకీం పర్యవేక్షకులు గంగాధర్ ఎంపీఓ రవిబాబు వివిధ గ్రామాల సర్పంచులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మెట్పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):




జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు నేరాల దర్యాప్తు పురోగతి ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్ పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు పెండింగ్ కేసుల దర్యాప్తు స్టేషన్ రికార్డుల నిర్వహణ సిబ్బంది హాజరు వివరాలు బీట్ వ్యవస్థ అమలు రౌడీషీటర్లు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఇంటెలిజెన్స్ సేకరణ బీట్ వ్యవస్థ రాత్రి గస్తీ వాహన తనిఖీలు అనుమానిత వ్యక్తులపై నిఘా సీసీ కెమెరాల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎస్పి వెంట డిఎస్పి రాములు ఎస్సై కిరణ్ కుమార్ రాజు నాయక్ సిబ్బంది ఉన్నారు.

# ఆగస్టు 10 జైలు భరోను విజయవంతం చేయాలి: సీఐటీయూ

తెలంగాణ పత్రిక దమ్మపేట (ఆగష్టు 4)



కేంద్ర ప్రభుత్వం కార్మికులపై దాడులను తీవ్రతరం చేస్తూ, సబ్సిడీలను రద్దు చేస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తోందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ విమర్శించారు. 7 దమ్మపేట మండలం పట్వారిగూడెం ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ప్రధాన డిమాండ్లు:**

కార్మిక చట్టాల సవరణ, లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి, నెలకు రూ. 42 వేల కనీస వేతనం చెల్లించాలి. రోజుకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న చేపట్టే ప్రభుత్వ కార్యాలయాల దిగ్బంధనం, జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, సునీత, శ్రీలత, సరోజిని, రాధ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 4

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆగస్టు-2026 స్వాతంత్ర్య మాసం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "సురక్ష కా తిరంగా -- సైబర్ స్వతంత్ర తెలంగాణ" సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం నాడు జిల్లా ఎస్పి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆగస్టు నెల పొడవునా సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలు, ముఖ్యంగా స్టాక్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ మోసాలు వంటి మోసాల పట్ల



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "సురక్ష కా తిరంగా" ప్రచార సందేశమైన "ఆగు -- ఆలోచించు, నిజం నిర్ధారించు, సైబర్ భద్రత పెంచు" అనే మూడు అంశాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. జాతీయ సైబర్ జాగృక్తా దివస్ సందర్భంగా 05.08.2026 నుంచి జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు సాధారణ ప్రజల భాగస్వామ్యంతో నెల పొడవునా సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ అవగాహన కలిగిన, సైబర్ సురక్షితమైన, సైబర్ స్వతంత్ర తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఎస్బి శ్రీశ్రీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, సైబర్ సెల్ ఎస్సై జుబేదా బేగం సైబర్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సముద్రాలింగాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**-స్వంతింటి కల సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగష్టు 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్నీ ఏఎంసీ చైర్మెన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్ష హన్మండ్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కలిసి మంగళవారం రోజున ప్రారంభించారు, ఈసందర్భంగా ఏఎంసీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని కతీజ సయ్యద్ ల ఇరవై ఏండ్ల స్వంతింటి కల సాకారం చేసిందని అన్నారు,గుడిసెలు లేని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమనీ అన్నారు,ఈ





నెలలో రెండు లక్షల మందికి కొత్త పెన్షన్లు మంజూరు కు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని కొమిరిశెట్టి విజయ తిరుపతి,పర్శ హన్మాండ్లు తెలిపారు,కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పంపించిన సారె చీర ను లబ్ధిదారులకు అంద జేశారు, స్వంతింటి కల నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లకు లబ్ధిదారులు కతీజా సయ్యద్ లు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూరెళ్లి రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ పూజం భూమరాజం నాయకులు కిషన్ గౌడ్,వేణుగోపాల్ గౌడ్ ,ప్రవీణ్ నాయక్, గణేష్,దేవయ్య,నాంపల్లి,తిరుపతి,రాంరెడ్డి,నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వైపరీత్యాల ద్వారా ఇండ్లు కూలిన వారికి ఇందిరమ్మ ఇండ్లు

**-ప్రభుత్వ సాయం - ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

సారంగాపూర్, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన పస్తం రమేష్ స్వప్న ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోగా వారి ఇంటిని పరిశీలించి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తక్షణ సాయంగా నష్ట పరిహారం ప్రభుత్వం ద్వారా 1 లక్ష 20 వేలు మంజూరు ఇప్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భరోసా ఇచ్చారు. అర్హుల అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుడిసెలు ఇల్లు కూలి పోయిన వారికి ప్రాధాన్యం ఉంటుందని గోడలు పూర్తి అయి రేకులు వేసుకొని ఉంటున్న వారికి స్లాబ్ కోసం 2 లక్షలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. మొదటి దశలో 3500 ఇల్లు మంజూరు చేయగా రెండవ దశలో 2 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే



తెలిపారు. ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ వహీద్ ఎంఎ డీవో నీరజ ఎంపీఓ సలీం సర్పంచ్ కోలపాక రాధ రాజు ఉప సర్పంచ్ ప్రభాకర్ పాక్స్ చైర్మెన్ మల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి మనోహర్ రెడ్డి సర్పంచుల ఫోరం కన్వీనర్ సొల్లు సురేందర్ వివిధ గ్రామల సర్పంచ్ లు చేకూట అరుణశేఖర్ మ్యాకల శేఖర్, రుషేంద్రశంకర్ రెడ్డి మల్యాల జ్యోతిశ్రీనివాస్ బాస మహేష్ తదితరులు ఉన్నారు.

# పార్టీ బలోపేతంలో యువత ముందుండాలి



**-సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి**

**-జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్.**

రాయికల్ మండల ఆగుస్టు 4(తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ అన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ యువతకి అవకాశాలు కల్పిస్తుందని కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులైన వారికి చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు.రాజకీయాల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని ప్రతి యువకుడు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి రావాలని సూచించారు.యువత తమ ప్రతిభ,సేవా దృక్పథం,నిబద్ధతతో ప్రజలకు చేరువై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడంతో పాటు సామాజిక సేవలో ముందుండాలని కోరారు.దేశాభివృద్ధి,రాష్ట్ర ప్రగతిలో యువశక్తి కీలకమని పార్టీ బలోపేతానికి యువత ముందుండి పనిచేయాలని ుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ యువతకు సముచిత ప్రాధాన్యతతో పాటు నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రానున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ బలుస సాయి,అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కర్నె భూమా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ,రాయికల్ పట్టణ యూత్ నాయకులు అల్లె పురుషోత్తం,అనుమల్ల చింటూ,కాశిరెడ్డి సంజీవ్,మోర చైతన్య,గుండేటి రూపేష్,నరంశెట్టి మనోజ్,గట్టు బంటు,సింగని వరుణ్,శ్రీరాముల సాయి,పడిగెల నరసింహా, కొత్తపెల్లి అరవింద్, శివ, శ్రీకాంత్, సాయి, హరీష్, జలపతి,మధు,యూత్ నాయకులు పాల్గొన్నారు.



# భద్రాద్రి జిల్లాలో ప్రతి ఎకరాకు సీతారామ జలాలు అందించాలి

-'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ఆగస్టు 6 నుంచి ప్రజాచైతన్య యాత్రలు

-పోడు భూములకు పట్టాలు, ధరల నియంత్రణ, కార్మిక చట్టాల రద్దుకు సీపీఐ డిమాండ్

కొత్తగూడెం, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి ఎకరాకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలని కోరారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని తాటిపల్లి రిసిడెన్సీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 7.80 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం కేవలం 2.40 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోందన్నారు. వంద కిలోమీటర్లకు పైగా గ్రావిటీ కాలువలు తవ్వి ప్రజలను నిర్వాసితులను చేసినప్పటికీ జిల్లాలోని రైతులకు పూర్తి స్థాయిలో నీరు అందకపోవడం విచారకరమన్నారు. సీతారామ ప్రాజెక్టు ఆయకట్టు పరిధిని విస్తరించి ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలోని చెరువులను నింపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నిత్యావసర వస్తువులు, పెట్రో ఉత్పత్తుల ధరలను అదుపులో ఉంచాలని, రైతులకు పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 44 కార్మిక చట్టాల మార్పులను ఉపసంహరించుకోవాలని, విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చాలని ఆయన పేర్కొన్నారు. దేశ ఐక్యత, రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, మతోన్మాద శక్తులను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 73 వేల ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, కేటీపీఎస్ సమీపంలో కొత్త విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలానికి ఆనుకుని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయడంతో పాటు పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ ఆధ్వర్యంలో 'బద్లావ్ జరూరీ హై' నినాదంతో ఆగస్టు 6 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి జిల్లాలో ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలు, గ్రామాలను కలుపుతూ యాత్రలు చేపడతామని వెల్లడించారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో "దేశంలో మార్పు కోసం" లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. యాత్రలకు ప్రజలంతా సంఘీభావం ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, వి. పూర్ణచందర్‌రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గనగళ్ల వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్.కె. ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.




# బిడ్డకు శ్రేష్ఠమైన మొదటి పౌష్టిక ఆహారం తల్లి పాలు

-మండల వైద్యాధికారి అభినయ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున మండలంలోని లింగన్నపేట గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు కార్యక్రమంలో డాక్టర్ అభినవ్ గారు తల్లులను ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టాలని ఆరు నెలల వరకు కేవలము తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని పుట్టిన వెంటనే తల్లి పాలు త్రాగడం వలన తల్లికి కూడా చాలా లాభాలు ఉన్నాయని రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ ఒబిసిటీ లాంటి వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తల్లి పాలు ఇవ్వడం వలన గర్భాశయం తొందరగా యధాస్థానంలోకి వస్తుందని ఈ విషయాన్ని గ్రామాలలోని తల్లులందరికి అర్థమయ్యేలాగా అవగాహన కల్పించాలని తినేశారు ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి స్వరూప మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు పాలు పట్టడం వలన తల్లి బిడ్డలకు ఇద్దరికీ కూడా ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటారని బిడ్డలో తల్లి పాలు తాగడం వలన సంపూర్ణంగా ఎదుగుదల ఉంటుందని తల్లి బిడ్డల మధ్యలో అనుబంధం పెరుగుతుందని తల్లిపాలు తాగిన పిల్లల్లో ఎక్కువ తెలివితేటలు ఉంటాయని డబ్బా పాల వలన బిడ్డ అనారోగ్యానికి గురి అవుతాడని వాంతులు విరోచనాలు వంటి రోగాల బారిన పడడం వలన పోషణ స్థామత్యాన్ని కోల్పోతారని తెలిపారు ఇప్పటికే ప్రపంచ గణంకాల ప్రకారం గంటలోపు ముర్రు పాలు పట్టేవారు 57.1 శాతం ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టేవారు 64.8 శాతం తల్లిపాలతో పాటు ఆరు నెలలు నిండిన పిల్లలకి అనుబంధాహారం మొదలు పెట్టే వాళ్ళు 66.7 శాతం ఆరు నెలల నుంచి రెండు సంవత్సరాల లోపు పిల్లలకి క్వాలిటీ క్వాంటిటీ ఫ్రీక్వెన్సీ ప్రకారం ఫుడ్ అందించే వాళ్లు 15.3 శాతం మాత్రమే ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి కావున అందరం కూడా తల్లుల్లో అవగాహన పెంచి ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని గ్రామాల్లోని తల్లులందరికీ తెలియ చేయాలని సూచించారు కార్యక్రమంలో డాక్టర్ అభినయ్ సిహెచ్ ఓ రవీందర్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి కళావతి డి స్వరూప పిహెచ్ఎం విజయ హెల్త్ సూపర్వైజర్ సీతా మహాలక్ష్మి ఈఎన్ఎంలు ఆశా వర్కర్ల అంగన్వాడీ టీచర్లు తల్లులు పాల్గొన్నారు





# సర్వే నం.472 ప్రభుత్వ భూమిపై కబ్జాల యత్నం

-ఎంఆర్ఓకు ఫిర్యాదు, వెంటనే చర్యలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 4:

హౌసింగ్ బోర్డుకు కేటాయించిన సర్వే నంబర్ 472లోని సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి వెంచర్‌గా అభివృద్ధి చేసి అమాయక ప్రజలకు ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసే ప్రజలు భవిష్యత్తులో తీవ్ర నష్టాలు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని రక్షించేందుకు దుండిగల్ ఎంఆర్ఓ రాజేశ్వర్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే భూమిలో 2024లో కూడా అక్రమ కబ్జాల ప్రయత్నాలు జరగగా అధికారులు వాటిని తొలగించినట్లు ఆయన గుర్తు చేశారు. అయితే హౌసింగ్ బోర్డుకు కేటాయించిన భూమికి శాశ్వత ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో కబ్జాదారులు మళ్లీ వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమ కబ్జాదారులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు ప్రభుత్వ భూమికి శాశ్వత ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో రక్షణ కల్పించాలని ఎంఆర్ఓను కోరినట్లు తెలిపారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన దుండిగల్ ఎంఆర్ఓ రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన మూడు బేస్‌మెంట్‌ల తొలగింపు చర్యలను ప్రారంభించారు. అలాగే త్వరలో హౌసింగ్ బోర్డు అధికారులతో కలిసి జాయింట్ సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి హద్దులను నిర్ధారించి రక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించిన ఎంఆర్ఓ రాజేశ్వర్ రెడ్డికి ఆకుల సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.



# సమస్యలుంటే దృష్టికి తీసుకురండి

-రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయాలి: ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్

తానూర్:04ఆగస్టు(తెలంగాణ పత్రిక)

గ్రామాల్లో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్ అన్నారు. మంగళవారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అధ్యక్షత న ఏర్పాటుచేసిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఊరి ప్రజలకు బాధ్యతగా సేవ చేయాలన్నారు. హార్టికల్చర్ సబ్సిడీలను రైతులకు వివరించాలని సూచించారు. వైద్యాధికారులు అందుబాటులో ఉంటూ మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సర్పంచులు వివరించారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థుల దృష్ట నూతన భావన మంజూరుకే వినతిపత్రం ఎమ్మెల్యే కు అందజేశారు. వివిధ శాఖ అధికారులు ప్రగతి నివేదికలను చదివి విన్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పాటిల్, ఉద్యావన శాఖ అధికారి జావిద్, ఎమ్మార్వో మహేందర్ నాథ్, ఎంపీడీవో శ్రీధర్,హంగిర్గా సొసైటీ చైర్మన్, వివిధ శాఖ అధికారులు, మండల సర్పంచులు, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: శంభీపూర్ క్రిష్ణ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 4:

దుండిగల్: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తమ ప్రధాన ధ్యేయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. ప్రజల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ క్రిష్ణను నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని చెప్పారు. ప్రజల సమస్యలను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద దృష్టికి తీసుకెళ్లి, వారి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలో నిర్వహించనున్న పలు శుభకార్యక్రమాలు, బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురు నాయకులు, అభిమానులు శంభీపూర్ క్రిష్ణను ఆహ్వానించారు. ఈనాడు పత్రిక శైలికి అనుగుణంగా వార్తను సంక్షిప్తంగా, నిష్పాక్షికంగా, ప్రచురణకు అనువుగా రూపొందించాను.

# ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో ఉన్న గాంధీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం రోజున రాష్ట్రీయ బాల్య స్వస్థ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థుల సాధారణ ఆరోగ్య పరిస్థితి, ఎత్తు, బరువు, కంటి చూపు, దంతాలు తదితర అంశాలను పరీక్షించి అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది డాక్టర్ అరుణ , అఖిల, పవిత్ర శిరీష, ఆశాలు పాల్గొని విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.

## వాగు పరిసరాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-తహసిల్దార్ మారుతి రెడ్డి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట తాహసిల్దార్ మారుతిరెడ్డి మండల ప్రజలకు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మానేరు పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నందున ఎగువన ఉన్న అప్పర్ మానేరు ప్రాజెక్ట్ లోకి భారీగా నీరు చేరినందున మత్తడి దూకి వాగులోకి వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున వాగు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగు వైపు ఎవరు వెళ్ళకూడదనీ వాగు పరిసరాలలో ఎటువంటి పశువులను అవుతలి గట్టుకు మేతకు తీసుకువెళ్లడం గానీ కట్టివేయడం గానీ చేయకూడదని పత్రికా ప్రకటన ద్వారా తెలియపరుస్తూ మండల ంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నట్లు తెలిపారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



# లలీతమాత అమ్మవారి ఆలయంలో సిద్దిపేట భక్తుల ప్రత్యేక పూజలు

-భక్తులు ఓడిబియ్యం సమర్పించి సహస్రనామ పారాయణం స్తోత్రాలు



జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో కొలువై ఉన్న 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితమాత దేవాలయంలో మంగళవారం భక్తులు పోటెత్తారు. సిద్దిపేట జిల్లా నుండి పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. లలితమాత ఆలయంలో అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో లలితా సహస్రనామ పారాయణం భక్తిశ్రద్ధలతో చేశారు. అమ్మవారి దర్శనం కోసం ఉదయం నుండే భక్తుల రద్దీ కనిపించింది. పూజలు పూర్తయిన అనంతరం ఆలయ అర్చకులు భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి కరుణ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో ఏర్పాట్లు చేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# ఇల్లంతకుంటలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



ఇల్లంతకుంట, ఆగస్టు 4, తెలంగాణ పత్రికలి

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, శిశువు జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు అందించడం చాలా అవసరమని అన్నారు. పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారు.తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు కావాల్సిన అన్ని పోషకాలు ఉండటంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇస్తూ కనీసం రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని కోరారు.ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి తమ పిల్లలకు క్రమం తప్పకుండా తల్లిపాలు అందించాలని, కుటుంబ సభ్యులు కూడా తల్లులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో విస్తృత అవగాహన ద్వారా ఆరోగ్యవంతమైన భావితరాన్ని నిర్మించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ, వార్డు సభ్యులు రేగుల కార్తిక్, ఎర్రోజు దీపిక, మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, రాకం సుమన్, కొట్టే ప్రమీల, అంతటి శ్రీకాంత్ గౌడ్, కునబోయిన రఘు, డాక్టర్. జీవన జ్యోతి పి హెచ్ సి విమల , సుహాసిని , రహీమున్నీసా , అంగన్వాడీ టీచర్లు ఒగ్గు విజయ, బైరి అరుణ, కాసుపాక బాబాయి, మామిడి వందన, ఆశా వర్కర్లు, నాయకులు కొట్టె వెంకన్న, ఒగ్గు రమేష్, మ్యాకల మల్లేశం, జమల్, చంద్రం, యువజన సంఘాల నాయకులు మామిడి రాజేల్లం, ఒగ్గు మధు, సతీష్, అనిల్, నిఖిల్, అజయ్, సమీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ను పరిశీలించిన మాజీ సర్పంచ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 4 (న్యూస్):

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 296వ డివిజన్ పరిధిలోని దుండిగల్ గ్రామ జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పాఠశాల ఆవరణలో నిల్వ ఉన్న నీటిని పరిశీలించిన ఆయన, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా పాఠశాల ప్రాంగణాన్ని వెంటనే శుభ్రపరచడంతో



పాటు, భవిష్యత్తులో వర్షపు నీరు నిల్వ కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



ముత్యం గౌడ్, వాపుల శ్రీనివాస్, మంగలి కుమార్, మేకల మోహన్, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

-గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు
-ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయి : సర్పంచ్ భూమాబాయి

తానూర్:04ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండలంలోని హంగీర్గా గ్రామంలో గ్రామ సర్పంచ్ భూమాబాయి ఆధ్వర్యంలో, ముధోల్ కు చెందిన భోస్లే గోపాల్ రావు పాటిల్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం,అలాగే నిజామాబాద్ సీనియర్ డాక్టర్ ప్రకాష్ గారిచే ఆయుర్వేద సేవలు నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు ఆధునిక పద్ధతుల్లో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అవసరమైన వారిని గుర్తించి తుదుపరి




చికిత్సకు సూచించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరంలో అందించిన వైద్య సేవలను సదునియోగం చేసుకున్నారు. నేత్ర వైద్యుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నేత్ర వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం అని, సమస్యలని



నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో వైద్యులు, కార్యదర్శి, వార్డ్ సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బోనాల పండుగ వేడుకలు

-బోనమెత్తిన సర్పంచ్ కల్లూరి సంధ్య.

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 4.

పోతంగల్ మండల కేంద్రంలోని అంగరంగ వైభవంగా బోనాల పండుగను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .గ్రామంలోని మహిళలు బోనాలను ఎత్తుకొని పోచమ్మ తల్లి ఆలయం వద్దకు వెళ్లి ధూపా దీప నైవేద్యాన్ని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు మాట్లాడుతూ.... గ్రామంలోని ప్రజలందరూ పిల్లలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు



అధికంగా పండి రైతులందరూ సుభిక్షంగా ఉండాలని దేవతలను ప్రార్థించామన్నారు. మండల కేంద్రంలో శివసత్తుల పోతురాజుల విన్యాసాలు కోలాటాలు డప్పు చప్పులతో బాజీ భజన్ త్రీలతో డిజె స్టెప్పులతో భక్తులను ఆనందింప చేశారు. అనంతరం ఆలయాల వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు



మజ్జిగ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు మాజీ ఎంపీపీ గంధపు పవన్ మాజీ ఎంపీటీసీ కేశ వీరేశం గ్రామ పెద్దలు గంధపురాజు గంధపు బజరంగ్ దత్తు శంకర్ వివిధ కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

-కొత్తగూడెం: శాసనసభ్యులు జారే

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 4

ఆదినారాయణ చేతుల మీదుగా శాసనసభ్యుల నివాసంలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రచార పత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ... ప్రతి గూడెంలో ఆదివాసీ జెండా ఎగురవేసి, జాతి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ హక్కులను, చట్టాలను పరిరక్షించుకోవడానికి బలమైన ఉద్యమాన్ని నిర్మించే



దిశగా యువత ముందడుగు వేయాలని తెలిపారు.

అలాగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన కేంద్రమైన కొత్తగూడెంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే భారీ సాంస్కృతిక ప్రదర్శనకు, బహిరంగ సభకు ప్రతి ఒక్క ఆదివాసీ తరలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు తెల్లం రామారావు దొర, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేశ్వరరావు, ఆదివాసీ యువ నాయకులు కాకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయుల స్వార్థంతోనే ప్రతిపక్షాల ఆరోపణలు

– బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి

జగిత్యాల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

అయోధ్య శ్రీరామ మందిరంలో విరాళాల సేకరణ అంశం వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు వక్రీకరిస్తూ పార్లమెంట్ లోపల వెలుపల నిరసనలు చేపట్టడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామమందిర విరాళాల్లో అవినీతి జరిగిందంటూ ఇండియా కూటమి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని



అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసి పారదర్శకంగా విచారణ చేపట్టిందని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రతినిధులు కూడ నైతిక బాధ్యతతో రాజీనామా చేశారని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్యదర్శి జంబర్తి దివాకర్ రాగిళ్ల సత్యనారాయణ ఇట్నేని రమేశ్ గర్వందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం..

# దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్ విడుదల

-ఆగస్టు 6 నుంచి రిజిస్ట్రేషన్ ప్రారంభం.....
ప్రిన్సిపాల్ రామకృష్ణ

జగిత్యాల టౌన్,తెలంగాణ పత్రిక, ఆగస్టు 4.

2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) ప్రక్రియలో చివరి విడత అయిన స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసినట్లు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), జగిత్యాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. దోస్త్ కోఆర్డినేటర్ డా. జి. చంద్రయ్యతో కలిసి విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కళాశాలలో ప్రస్తుతం బీఎస్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ హెల్త్ కేర్ (ఏఈడీపీ), బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం బీఎఫ్ఎస్ఐ, బీఏ (ఇంగ్లీష్,ఉర్దూ మీడియం) తదితర కోర్సుల్లో పరిమిత సంఖ్యలో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుకూలంగా రూపొందించిన బీఎస్సీ హెల్త్ కేర్ మరియు



బీఎఫ్ఎస్ఐ (ఏఈడీపీ) కోర్సుల్లో కూడా పరిమిత సంఖ్యలో సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 6 నుంచి 11 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఆగస్టు 6 నుంచి 12 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు కొనసాగుతుందని తెలిపారు. ఆగస్టు 14న సీట్ల కేటాయింపు జరగనుండగా, సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 14 నుంచి 18 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తిచేసిన విద్యార్థులు ఆగస్టు 17, 18 తేదీల్లో ఇంటర్మీడియట్ ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ), ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు, వాటి జిరాక్స్ ప్రతులతో కళాశాలకు హాజరై కాలేజ్ కన్ఫర్మేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే కాలేజ్ కన్ఫర్మేషన్ పూర్తిచేసుకున్న విద్యార్థులు ఇంట్రా కాలేజ్ ఫేజ్--2 ద్వారా ఆగస్టు 20, 21 తేదీల్లో తమ దోస్త్ వ్యక్తిగత లాగిన్ ద్వారా కోర్సు మార్పు కోసం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని, ఇందుకు సంబంధించిన సీట్ల కేటాయింపు ఆగస్టు 22న జరుగుతుందని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్ ఫేజ్ చివరి అవకాశం కావడంతో ఇప్పటివరకు ప్రవేశాలు పొందని విద్యార్థులు వీలైనన్ని ఎక్కువ వెబ్ ఆప్షన్లు నమోదు చేసి ఈ అవకాశాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, అధ్యాపకులు ప్రొ. వి. వరప్రసాద్, డా. సంగీత రాణి, జి. రామచంద్రమ్, ఎస్. మల్లికార్జున్, డా. వి. జమున, జి. నీరజ, డా. జి. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో "బాధ్లావు జరూరి హై మార్పు కావాలి" పోస్టర్ ఆవిష్కరిణ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 4

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో "బాధ్లావు జరూరి హై మార్పు కావాలి" అనే నినాదంతో నిర్వహించనున్న ఆగస్టు 6 నుండి 12 వరకు ప్రజా చైతన్య యాత్రలు సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే "చలో ఢిల్లీ" మహా ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను సిపిఐ పార్టీ కార్యాలయం నందు మహిళ సమాఖ్య వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఐక్యంగా నిరసించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గమని పేర్కొన్నారు. అదేవిధంగా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా సీతారామ-- సీతమ్మ ధార ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలి, బీటీపీఎస్, సీతారామ ప్రాజెక్టు, కేటీపీఎస్‌తో పాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణాల వల్ల భూములు కోల్పోయిన నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించాలి, అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్మికుల కోసం ఈఎస్ఐ (ఈఎస్ఐ) ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 6 నుండి 12 వరకు నిర్వహించే ప్రజా చైతన్య యాత్రలను, అలాగే సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరిష రత్న కుమారి, పైడీపల్లి లక్ష్మి, మేదీని లక్ష్మి, దార్ల లక్ష్మి, పల్నాటి వీణ పల్నాటి ప్రశాంతు, షైక్ షాహిన్, శ్రీరాముల విజయలక్ష్మి , కవిత, సుజాత, భారతి,తదితరులు పాల్గొన్నారు

# ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా తాత్కాలిక వంతెన పునరుద్ధరణ చేయాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలింగంపేట మండలం లింగంపల్లి కుర్దు గ్రామం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న తాత్కాలిక వంతెన పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వంతెన పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో



నాణ్యతకు ఎలాంటి రాజీ పడకూడదని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బలమైన నిర్మాణ ప్రమాణాలను పాటించాలని సూచించారు. వంతెన మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, అవసరమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, పోలీసు మరియు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్, రాజేశ్ చంద్ర ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 1,300 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు నిర్దేశించిన 1,300 ఎకరాల లక్ష్యాన్ని సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆయిల్ పామ్ సాగుపై సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించి పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే




ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి మండలంలో లక్ష్యాల వారీగా ప్రణాళిక రూపొందించి, అర్హులైన రైతులను గుర్తించి సాగుకు ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని, లక్ష్య సాధనలో ఎలాంటి నిర్లక్ష్యానికి



తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి, సహకార అధికారి, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు, పీఏసీఎస్ కార్యదర్శులు, హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి పై గ్రామసభ

-గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా నిర్వహణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి) కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మల్లుగారి పద్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈసమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్థులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ గ్రామసభ కార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి కార్యదర్శి వినీల్ రెడ్డి వార్డు సభ్యుల తోపాటు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజాప్రతినిధులు, వివిధ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో కొత్త బోరు ఏర్పాటు

-విద్యార్థినులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే మా లక్ష్యం..
సర్పంచ్ మల్లు గారి పద్మ.



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ నిధులతో సర్పంచ్ మల్లు గారి పద్మ, చేతుల మీదుగా కొత్తగా బోర్ వేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలకు తగినంత తాగునీరు అందే అవకాశం ఏర్పడింది. కొంతకాలంగా తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థినులు, సిబ్బందికి ఈ బోర్ ఏర్పాటు ద్వారా ఉపశమనం లభించనుంది. పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈకార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి వార్డు సభ్యులు కేజీబీవీ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారును కలిసిన జంగంపల్లి కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి ,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాదులో ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసిన జంగంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామంలోని పలు సమస్యలను నాయకులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకురగా షబ్బీర్ అలీ వెంటనే సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి జంగంపల్లి గ్రామ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ప్రకాష్, వార్డ్ మెంబెర్ రవి, సిద్దారములు, మాజీ సర్పంచ్ నర్సింలు, టెంపుల్ డైరెక్టర్ కార్తీక్, ఆనంద్, బాలనర్సవ్వ, రామస్వామి, ఫయాజుద్దీన్, రమేష్ గౌడ్, నర్సింలు, దుర్గయ్య, అర్చన, బాలనర్సవ్వ, లింగం బాలయ్య, రాజు, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి ,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లాలో కొనసాగుతున్న భారీ వర్షాల పరిస్థితుల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వర్షాల పరిస్థితి, చెరువులు, వాగులు, రహదారులు, వంతెనలు, పాత భవనాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, వాగులు, కాలువలు, నీటి ప్రవాహాల వద్దకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని సూచించారు. ముఖ్యంగా యువత, పిల్లలు సెల్ఫీలు తీసుకోవడం, ఈత కొట్టడం లేదా ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని దాటేందుకు ప్రయత్నించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తంగా ఉంచి, ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా పర్యవేక్షించాలని కోరారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న లింగంపేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలోని కేకేవై రహదారిపై కిలోమీటర్ 121/2-4 వద్ద చేపట్టిన పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్



తెలిపారు. సంబంధిత శాఖలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో ఆ మార్గంలో రాకపోకలు పునరుద్ధరించబడినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని చెరువుల కట్టలు, వంతెనలు, కల్వర్టులు, రహదారులు, పాత భవనాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు తలెత్తిన వెంటనే రక్షణ చర్యలు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లుతున్నందున, చెరువు పరివాహక ప్రాంతాలతో పాటు జీఆర్ కాలనీ ప్రజలు మరియు సమీప వార్డుల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అవసరం లేకుండా చెరువు పరిసర ప్రాంతాలకు వెళ్లవద్దని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. జిల్లాలో వర్షాల కారణంగా జరిగిన నష్టాలను కూడా సమీక్షించారు. ఇప్పటివరకు మొత్తం 171 గృహాలు దెబ్బతినగా, వాటిలో 167 గృహాలు పాక్షికంగా, 4 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా 4 చెరువులు దెబ్బతినగా, 32 రహదారులు వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్నట్లు అధికారులు నివేదించారు. నష్టపరిహార అంచనా, పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనుల నిర్లక్ష్యంపై కేటీఆర్ రాజీనామా చేయాలి

**-బిజెపి మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్**

**-మాజీ ఎంపీటీసీ కోటయ్య గారి రాజేందర్ రెడ్డి**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు4**

తెలంగాణ వస్తే గ్రామాలు మండలాలు బాగుపడతాయని ఆశపడి బంగపడినటువంటి మండలం గంభీరావుపేట గడిచిన 4 సంవత్సరాల కాలంలో సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారులున్నటువంటి మానేరు వాగు బ్రిడ్జి నిర్మాణం సంవత్సరాలు గడిచినా కూడా పనులు మాత్రం ఎక్కడికక్కడే ఉన్నాయి మళ్లీ రేపు మాపు ఎగువ మానేరు నిండి వరద వస్తే తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు తిరిగి కొట్టకపోయే ప్రమాదం ఉన్నది దీని ద్వారా ప్రభుత్వానికి ప్రతిసారి నష్టం జరుగుతున్నది ప్రజలకు నష్టం జరుగుతున్నది కనీసం



దీనిపై ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించకపోవడం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా కూడా ప్రభుత్వం కూడా పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైనటువంటి విషయం ఇట్టి నిర్మాణంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష సమావేశం నిర్వహించి బ్రిడ్జి పనులు త్వరలో పూర్తి చేయాలని



స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో అలసత్వం వహించానని ఒప్పుకుంటూ బేశరథగా తన ఎమ్మెల్యే పదవి రాజీనామా చేసి మండల ప్రజలకు క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కోటయ్య గారి రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు

# జిల్లాలో హర్ ఘర్ తిరంగా విజయవంతం చేయాలి

**-బిజెపి జోనల్ ఇంచార్జ్ రంజిత్ మోహన్**

**కామారెడ్డి ,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

హర్ ఘర్ తిరంగా సన్నాహక సమావేశంలో భాగంగా బీజేపీ కామారెడ్డిజిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమ జోనల్ ఇంచార్జి రంజిత్ మోహన్ మాట్లాడుతూ జాతీయ భావం పెంపొందించే



ఉద్దేశంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రతి ఇంటిపై జాతీయ జండా ఎగరవేసే విధంగా బీజేపీ కార్యకర్తలు యువత నీ, మహిళలను, విద్యార్థులను జాగృతం చేయాలని అంతకు ముందు మండల కేంద్రాల్లో, అసెంబ్లీ ల వారిగా, జిల్లా కేంద్రంలో తిరంగా ర్యాలీ లు నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్య చరిత్ర, స్వాతంత్రం కోసం అమరులైన పోరాట యోధుల జీవిత చరిత్ర ఇప్పటి యువతకి తెలియజేయాల్సిన అవసరం ఉందని, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ పథకాన్ని ఆవిష్కరించాలని అన్నారు.

# రక్తదానానికి యువత ముందుకు రావాలి



**-7న బిబిపేటలో రక్తదాన శిబిరం**

**-కరపత్రాల ఆవిష్కరణ**

**కామారెడ్డి ,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాబిబిపేట మండల కేంద్రంలోని వాసవి క్లబ్ లో 7వ తేదీ శుక్రవారం రోజున వాసవి క్లబ్ , కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవిఎఫ్),మణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీ సహకారంతో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీబీపేట్ యస్ఐ నవీన్ చంద్ర,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని దీనికి సహకరిస్తున్న వాసవి క్లబ్ బిబిపేట్ మరియు మణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వ్యాధి కలిగిన చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని వారి ప్రాణాలను కాపాడాలంటే వారికి రక్తాన్ని అందజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు యువకులు ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు ఎండి జమీల్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,వాసవి క్లబ్ వైస్ గవర్నర్ భాశెట్టి నాగేశ్వర్,అధ్యక్షులు మురికి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి రెడిశెట్టి శ్రీనివాస్,కోశాధికారి జోగ్రిగల శ్రీనివాస్,వైశ్య సంఘం కార్యదర్శి ఇల్లందుల ఆంజనేయులు, కోశాధికారి తొడుపునూరి శ్రీనివాస్,బచ్చు రామచంద్రం లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం.. పేద విద్యార్థులకు శాపం

**-ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి:**

**ఇల్లంతకుంట, ఆగస్టు 4, తెలంగాణ పత్రిక**



రాష్ట్రంలో ఇప్పటికే రూ.11 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దీని వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు డిగ్రీ విద్యకు దూరమవుతున్నారని ఏ బి వి పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అనేక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు మూతపడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బాలికలు ఉన్నత చదువుకు దూరమవడం సరైనది కాదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మూతపడ్డ డిగ్రీ కళాశాలలను తిరిగి తెరిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు డిగ్రీ విద్య అందించాలన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి వల్ల ప్రైవేట్ కళాశాలల లెక్చరర్లు రోడ్డున పడటం అన్యాయమని అన్నారు.

# తల్లి ముర్రిపాల లో ఉన్న పోషకాలు ఎందులోనూ లభించవు




**కామారెడ్డి, ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఈరోజు చర్మల్ తండా గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా తల్లిపాల ఔన్నత్యం గొప్పదనం మరియు ముర్రుపాలు వాటి విలువను గురించి పోషక విలువలను గురించి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా ఆడపిల్లల జనన అభివృద్ధి కోసం ఇన్ఫాంట్ బేబీ కిట్టును గ్రామంలో ఆడపిల్లలను ప్రసవించిన వారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం మన జిల్లాలో ఈ గ్రామంలోని గ్రామీణ స్థాయిలో ప్రారంభించడం ప్రథమమని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఈ కార్యక్రమాన్ని మా గ్రామంలో నిర్వహించడం నాకు చాలా ఆనందంగా ఉందని ఆడపిల్లల పుట్టుక వారి గౌరవం వారి అభివృద్ధి కోసం గ్రామీణులందరం కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ గ్రామం ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మరియు సూపర్వైజర్ వినోదిని గ్రామ ప్రజలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిఎంఆర్ ఎల్ ఓ సి చెక్కు అందజేత



**కామారెడ్డి,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చెందిన కంశెట్టి మణెమ్మ కీళ్ల ఆపరేషన్ నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా గ్రామ సర్పంచి ఐరన్ నరసయ్య రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా వారు 75,000 వేల రూపాయలు సి ఎం ఆర్ ఎల్ ఓ సి మంజూరు చేయించారు. మంగళవారం రోజున కంసెట్టి మన్నెమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, మాజీ అధ్యక్షులు అనంతరెడ్డి, పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు కూర లత సంతోష్, చేనేత చైర్మన్ బత్తిని సిద్ధ రాములు, కటికే శ్రీనివాస్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ ఆసుపత్రికి రూ.లక్ష ఈసీజీ యంత్రం అందజేత

**-ఆసుపత్రికి సేవ సహాయం చేసిన డాక్టర్ కర్ణకోట కళావతి**

ముధోల్:04ఆగస్టు(తెలంగాణ పత్రిక)



ముథోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 1974--76 సంవత్సరాల్లో వైద్యురాలిగా సేవలందించిన డాక్టర్ కర్ణకోట కళావతి తాను పనిచేసిన ఆసుపత్రిని మరువకుండా రోగుల సేవార్థం రూ.లక్ష విలువైన ఈసీజీ యంత్రాన్ని బహూకరించారు. అలాగే ఆసుపత్రిలో రోగులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్ ప్యూరిఫైయర్‌ను కూడా అందజేశారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చిన సందర్భంగా సుమారు 50 సంవత్సరాల క్రితం ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తొలిసారిగా వైద్యురాలిగా విధులు నిర్వహించిన రోజులను డాక్టర్ కళావతి గుర్తు చేసుకున్నారు. తాను పనిచేసిన ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న రోగులకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఈసీజీ యంత్రం, వాటర్ ప్యూరిఫైయర్‌ను అందజేసినట్లు తెలిపారు. ముథోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఈసీజీ యంత్రం, వాటర్ ప్యూరిఫైయర్‌ను ప్రారంభించారు. తాను పనిచేసిన ప్రాంతాన్ని, ఆసుపత్రిని మరువకుండా రోగుల కోసం తనవంతు సహాయం చేసిన డాక్టర్ కర్ణకోట కళావతికి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ వీడియో కాల్ ద్వారా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ అస్రార్, టి బి సూపర్వైజర్ లాలయ్య,నర్సులు, ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ కళావతి సేవా భావాన్ని అభినందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.. నిరుపేదలకు అండగా బీఆర్ఎస్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 4:




అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కీలకంగా నిలుస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రిలీఫ్ ఫండ్ చెక్కులను జీడిమెట్ల 132వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 132వ డివిజన్‌లోని వెన్నెలగడ్డకు చెందిన అన్నబోయిన శాంత (భర్త: దివంగత మల్లేష్)కు రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య భద్రతకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ చొరవతో అనేక మంది నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా సహాయం అందుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లా ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్. వెంకట రమణ








భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 4

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్. వెంకట రమణ మంగళవారం జిల్లా ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగూడెం డీఎఫ్‌వో సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ని, ఆర్‌డీవో డి. మధు ని వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు. ఈ సందర్భంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా అభివృద్ధి, జిల్లా యంత్రాంగంతో సమన్వయం, ప్రజా ప్రయోజన కార్యక్రమాలపై సంక్షిప్తంగా చర్చించారు. నూతన జనరల్ మేనేజర్‌కు జిల్లా ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో పరస్పర సహకారంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తే సహించేది లేదు

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్.**

తెలంగాణ పత్రిక ఆగస్టు 04 కరీంనగర్ :



జనసేన నాయకులు, న్యాయవాది భేతి మహేందర్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలు చేస్తూ, ప్రతిష్టకు భంగం కలిగించేలా మాట్లాడుతూ ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నారని, ఇలాంటి చర్యలు మానుకోకపోతే, బేతి మహేందర్ రెడ్డి పై పరువు నష్టం దావాకేసుతో పాటు చట్టపరమైన చర్యలు చేపడతానని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్ హెచ్చరించారు. మంగళవారం కరీంనగర్లో సుధాకర్ పటేల్ మాట్లాడుతూ తన కమిట్‌మెంట్ గురించి హిందుత్వవాదులందరికీ తెలుసనని, కాషాయ జెండా, కమల పువ్వు జెండా ఎత్తుకొని దశాబ్దాలుగా హిందువుల ఐక్యత కోసం పోరాడుతున్న వ్యక్తినని, కార్పొరేషన్ ఎన్నికల నుంచి మహేందర్ రెడ్డి తన పై కక్ష పెంచుకుని అసత్య ప్రచారాలు చేస్తూ వ్యక్తిగతంగా దూషిస్తున్నారన్నారు. బేతి మహేందర్ రాజకీ యంగా ఎదగాలి కానీ, ఇలాంటి వ్యక్తిగత, చౌకబారు విమర్శలు మాను కుంటే మంచిదన్నారు. తన ప్రతిష్టకు భంగం కలిగేలా మాట్లాడిన అంశాలను ఓపిక పట్టానని, ఒకవేళ ఇకపై కూడా ఇలాగే వ్యవహరిస్తే సాక్ష్యాధారాలతో భేతి మహేందర్ రెడ్డిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని, చట్టపరమైన చర్యలు చేపడతానని సుధాకర్ పటేల్ స్పష్టం చేశారు.

# చేయూత పింఛన్ల పంపిణీ

**-ఫీల్డ్ వెరిఫికేషన్ పనులను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ (శిక్షణ విభాగం)**




తెలంగాణ పత్రిక, ఆగస్టు 04 మందమర్రి:

మున్సిపాలిటీలో చేయూత పింఛన్ల పంపిణీ,ఫీల్డ్ వెరిఫికేషన్ పనులను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్ (శిక్షణ విభాగం). మంగళవారం మందమర్రి మున్సిపాలిటీలో చేయూత పింఛన్ల పంపిణీ,లైవ్ ఆథెంటికేషన్,మరణాల నమోదు, కొత్త చేయూత పింఛన్ల అర్హత నిర్ధారణకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ పనులను మహమ్మద్ విలాయత్ అలీ,డిప్యూటీ కలెక్టర్ (శిక్షణ విభాగం) ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. హరితహారం, వనమహోత్సవం, పారిశుద్ధ్య నిర్వహణ, ఫాగింగ్ కార్యక్రమాలు తదితర మున్సిపల్ సేవల అమలుపై కూడా సమగ్రంగా పర్యవేక్షించి, పురోగతిని సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా అన్ని కార్యక్రమాలను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డి.అన్నాజీ, డి.పి.ఎం,పింఛన్లు, డి.ఆర్.డి.ఏ, మంచిర్యాల,పింఛన్ల విభాగం సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వరి, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బొల్లు శ్యాంబాబు, సంబంధిత వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కడారి శారద కుటుంబానికి ఆర్థిక సాయం



మంగపేట, ఆగస్టు 4:(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం పూరేడుపల్లి గ్రామానికి చెందిన కడారి శారద అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి, నియోజకవర్గ యువనేత కుంజ సూర్య రూ.5,000 ఆర్థిక సాయం అందించారు.జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు పాయం అనిత సమాచారం మేరకు ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క కుటుంబానికి అండగా ఉంటారని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తుందని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూణెం నర్సయ్య, ఎస్.కె. అజ్మత్, బొజ్జ నరేష్, సింగ నరసింహారావు, తోలం నాగబాబు, పూణెం హేమంత్, తిరుపతి, పెద్దల నరేష్, పూణెం సుష్మిత, నరసమ్మ, వాసంపల్లి రజిత, ఎస్.కె. ఆస్మా, పూణెం శోభారాణి, ఎట్టి పార్వతి, సరిత, తాటి వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వంకాయగూడెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహణ



శంకరపట్నం ఆగష్టు 4: తెలంగాణ పత్రిక:

శంకరపట్నం మండలంలోని వంకాయగూడెం అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ వెన్నం మల్లేశం అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అందించే ప్రయోజనాలు, గర్భిణీ మహిళలు తీసుకోవాల్సిన పోషకాహారం, గర్భధారణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.దఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసయ్య, ప్రాథమిక పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం స్వరూప, ఉప సర్పంచ్ గుర్రం రేణుక, వార్డు సభ్యులు అలువాల లలిత, పొన్నం అంజలి, బుర్ర చంద్రమౌళి గౌడ్, అంగన్వాడి టీచర్ వెన్నం పద్మ, ఆశ కార్యకర్త చలిగంటి లక్ష్మి, గ్రామ పెద్ద రైతు కొమురయ్య, మహిళా సంఘాల సభ్యులు గుండా సంధ్యారాణి, నాంపల్లి రజిత, రౌతు మణెమ్మ, రౌత్ తార, గర్భిణీ మహిళలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# బీర్కూర్ హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు



కామారెడ్డి, ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీర్కూర్‌లో 2018లో జరిగిన వడ్ల మారుతి హత్య కేసులో నిందితులు వడ్ల గజానంద్, వడ్ల సాయిలకు కోర్టు జీవిత ఖైదు విధించింది. కుటుంబ ఆస్తి వివాదమే హత్యకు కారణమని దర్యాప్తులో తేలింది. నిందితులకు ఒక్కొక్కరికి2 వేల జరిమానా కూడా విధించింది.

# తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపకులు బోట్ల కార్తీక్

**-రాష్ట్ర అధ్యక్షులు బుర్ర సురేష్ కుమార్**

కామారెడ్డి ,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా వార్డు సభ్యుల ఫోరం జిల్లా కో కన్వీనర్ గా పాల్వంచ మండల పరిధిలోని ఇసాయిపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు కామటి శేఖర్ ను నియమించినట్టు రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు నపై ఉన్న నమ్మకంతో కామారెడ్డి జిల్లా కో కన్వీనర్ గా నియమించిన వ్యవస్థపకులు బోట్ల కార్తీక్ కి రాష్ట్ర అధ్యక్షులు సురేష్ కి కృతజ్ఞతలు కామారెడ్డి జిల్లాలో ప్రతి గ్రామంలో మండల్ లో ఏవార్డు సభ్యునికి సమస్య ఉన్న నావంతు కృషి చేస్తాను అన్నారు.

## రాహుల్ గాంధీ కి కుమార్తె వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన జుక్కల్ ఎమ్మెల్యే



కామారెడ్డి,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాజుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీలోని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తన కుమార్తె వివాహ మహోత్సవానికి ఆహ్వానిస్తూ వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఆహ్వానించగా రాహుల్ గాంధీ ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించారు. నూతన దంపతులకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో కళకళలాడాలని ఆకాంక్షించారు.

## కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాస పూజలు



కామారెడ్డి, ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆషాఢ మాసం సందర్భంగా కామారెడ్డి జిల్లాబీబీ పేట మండల కేంద్రంలో శ్రీ నగరేశ్వర దేవాలయంలో ప్రతిష్ఠించబడిన శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారికి ఈరోజు శాకాంబరి అలంకారం వాసవి మహిళలు అందరూ గోరింటాకు పూజ కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాదాలు అల్పాహారం స్వీకరించారు,తదుపరి ఆర్యవైశ్య మహిళలు సభ్యులందరికీ వనభోజన కార్యక్రమం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు మహిళలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు అని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్ తెలిపారు.

## తండ్రిని కిరాతకంగా చంపిన కొడుకు

ఓదెల ఆగస్ట్ 04 తెలంగాణ పత్రిక





కొడుకు చేతిలో దారుణకు హత్యకు గురైన సంఘటన మడక గ్రామంలో చోటు చేసుకుంది కొడుకు సైకో గా మారి కన్నతండ్రిని కిరాతకంగా హత్య చేయడం గ్రామంలో కలకలం రేపింది స్థానిక వివరాల్లోకి వెళితే ఓదెల మండలంలోనిమడక గ్రామంలో సైకోగా మారి తండ్రిని కొట్టి చంపిన కొడుకు కొడుకు సైకోగా మారి తండ్రిని కొట్టి చంపిన ఘటన మడక గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది స్థానికుల కథనం ప్రకారం.. మ్యాక మాదయ్య (70) అనే సింగరేణి విశ్రాంతి కార్మికుడు ఇంటి వద్దే ఉంటున్నాడు. కాగా అతడి కుమారుడు బాపూరావు మంగళవారం ఎవరు లేని టైంలో తండ్రి మాదయ్యను బండరాళ్లతో కొట్టి చంపాడు. కాగా బాపూరావు సైకోగా తిరుగుతాడని గ్రామస్తులు తెలుపుతున్నారు. కాగా ఈ హత్య జరిగిన ఘటన సమాచారం పోలీసులకు అందడంతోటి హుటాహుటిన సంఘటనాస్థలానికి పొత్కపల్లి ఎస్సై సనత్ రెడ్డి వెళ్లి వివరాలు తెలుసుకుంటున్నారు. కాగా ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తల్లి పాలలోనే పూర్తి పోషకాలు

-డెలివరీ అయిన గంటలో తల్లి వద్దకు బిడ్డను చేర్చాలి
-రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు
-బాలింతలకు పండ్ల పంపిణీ
-జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్





తెలంగాణ పత్రిక ఆగస్టు 04 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

తల్లి పాలలోనే బిడ్డకు కావలసిన అన్ని పోషకాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తెలిపారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను ఆగస్టు 01 నుంచి 07 వ తేదీ వరకు కొనసాగుతుండగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో మంగళ వారం బాలింతలకు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థులు తల్లి పాల ప్రాముఖ్యత,పాలు ఇచ్చే విధానం, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం,పలు అనుమానాలు,అపోహలను వీడేలా నాటిక ద్వారా అవగాహన కల్పించారు.అనంతరం పలువురు బాలింతలకు జిల్లా కలెక్టర్ పండ్లను పంపిణీ చేశారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత తల్లి వద్దకు చేర్చాలని తెలిపారు.తల్లి పాలు ఇవ్వడంతో బాలింతకు అలాగే బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తుందని వివరించారు.డెలివరీ అయిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు ఇవ్వాలని సూచించారు.మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లి పాలే ఇవ్వాలని స్పష్టం చేశారు.పాలు పిల్లల ఎదుగుదల,బరువు పెరిగేందుకు ఉపయోగప డుతాయని తెలిపారు.దీంతో బాలింతలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు బాలింతలు ఆహారం తీసుకోవాలని తెలిపారు.బాలింతలు పోషకాహారం, డ్రై ఫ్రూట్,తినాలని సూచించారు.పుట్టిన బిడ్డకు పాలు ఎలా ఇవ్వాలో శిక్షణ ఇవ్వాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు.తల్లిపాల వారోత్స వాలు జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఆశ వర్కర్లు తమ పరిధిలోని బాలింతలను కలిసి ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పాలు ఇవ్వడం మందులు క్రమం తప్పకుండా తీసుకోవడంపై అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జీజీహెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్,వార్డు కౌన్సిలర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా,వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి అర్హులను పారదర్శకంగా గుర్తించాలి

- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.



తెలంగాణ పత్రిక ఆగస్టు 04 కరీంనగర్ :

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, అర్హులకు ఎలాంటి అన్యాయం జరగకుం డా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో దరఖాస్తును కనీసం రెండుసార్లు పరిశీలించి, అర్హత ప్రమాణాల ప్రకారమే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. సరైన కారణం లేకుండా ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించవద్దని సూచించారు. ప్రతి వార్డులో క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పారద ర్శకంగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని, డబుల్ బెడ్‌రూ మ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను నిష్పక్ష పాతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమా వేశంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, తమ మున్సిపాలిటీ పరిధిలో అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. హుజురాబాద్ మున్సి పల్ కమిషనర్ కిషన్ మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, మిగిలిన ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చర్మల్ తండాలో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

-ఆడశిశువుల తల్లులకు శిశు సంరక్షణ కిట్ల పంపిణీ
- తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



తెలంగాణ పత్రిక, ఆగస్టు 4 కామారెడ్డి ప్రతినిధి:

కామారెడ్డి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం రాజంపేట మండలంలోని చర్మల్ తండా గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల విలువ, శిశువుల ఆరోగ్యాభివృద్ధిలో తల్లిపాల పాత్ర, పోషకాహార ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు అందించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించి, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలే ఉత్తమ ఆహారమని సూచించారు. అనంతరం "ఆడబిడ్డను కాపాడుదాం – – ఆడబిడ్డను చదివిద్దాం" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇటీవల ఆడశిశువులకు జన్మనిచ్చిన తల్లులకు శిశు సంరక్షణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామీణ స్థాయిలో జిల్లాలో తొలిసారిగా చర్మల్ తండాలో ప్రారంభించడం ఆనందదాయకమని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాటాడుతూ, తమ గ్రామంలో ఇటువంటి అవగాహన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆడపిల్లల జననం, విద్య, ఆరోగ్యం, అభివృద్ధికి గ్రామస్థులందరూ కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, పర్యవేక్షకురాలు వినోదిని, గ్రామ ప్రజలు, మహిళలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పొంగిన వాగులు, చెరువుల పరిశీలన

-పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ
-అర్గొండ ఉన్నత పాఠశాలలో మొక్కల నాటకం





తెలంగాణ పత్రిక, ఆగస్టు 4 కామారెడ్డి ప్రతినిధి:

సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రాజంపేట మండల పరిధిలోని గుండారం వాగు, నడిమి తండా వాగు, ఎల్లాపూర్ తండా పెద్దవాగుల్లో నీటి ప్రవాహం ఉద్ధృతంగా కొనసాగుతున్నట్లు సమాచారం అందడంతో మండల తహసీల్దార్ జానకి, మండల అభివృద్ధి అధికారి సూర్యజీ, మండల పంచాయతీ అధికారి జబేర్ ఇమాదుద్దీన్ అహ్మద్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాగుల్లో ప్రవహిస్తున్న నీటి పరిస్థితిని పరిశీలించిన అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని, వరద నీటి వద్దకు ఎవరూ వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అనంతరం ఎల్లారెడ్డిపల్లి సంగు చెరువును సందర్శించి నీటి నిల్వలు, చెరువు కట్ట భద్రతను పరిశీలించారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో చెరువుపై నిరంతర నిఘా ఉంచి అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదుపరి ఎల్లారెడ్డిపల్లి తండా ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి నిర్వహణను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, పోషకాహార ప్రమాణాలను పరిశీలించి చిన్నారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనం తరం అర్గొండ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణను వణికిస్తున్న కొత్త మహమ్మారి.. బాధితుల్లో 60 శాతం మంది హైదరాబాదీలేనట.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాత్రి పది దాటిందంటే ఊరంతా నిశ్శబ్దం.. ఇది ఒకప్పటి మాట. ఇప్పుడైతే పల్లె, పట్నం అనే తేడా లేకుండా తెలంగాణ ప్రజల్ని ఓ సైలెంట్ కిల్లర్ హంట్ చేస్తోంది . అదే 'నిద్రలేమి'. ఒకప్పుడు కేవలం వృద్ధాప్యంలో లేదా తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నవారిలో మాత్రమే కనిపించే ఈ పరిస్థితి.. ఇప్పుడు చిన్నా పెద్దా అందరినీ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.తాజా అధ్యయనాలు తెలంగాణలో నిద్రలేమి తీవ్రతను కళ్లకు కడుతున్నాయి. రాష్ట్రంలో 22 నుంచి 37 శాతం మంది ప్రజలు నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిసింది. ఇందులో 7.6 శాతం మందికి తక్షణం వైద్య చికిత్స అవసరమైన పరిస్థితి నెలకొనడం ఆందోళన కలిగిస్తోందిముఖ్యంగా హైదరాబాద్ మహా నగరంలోని ఐటీ కారిడార్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. కార్పొరేట్, సాఫ్ట్‌వేర్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఏకంగా 62 శాతం మంది కంటినిండా నిద్రపోవడం లేదని తేలింది. షిఫ్టుల వారీగా రాత్రింబవళ్లు పనిచేయడం వల్ల వీరి బాడీ క్లాక్ పూర్తిగా దెబ్బతింటోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ నిద్రలేమికి ప్రధాన కారణం.. మన చేతుల్లో ఉండే స్మార్ట్‌ఫోన్లేనని అధ్యయయానాలు చెబుతున్నాయి! పడుకునే ముందు సోషల్ మీడియాలో రీల్స్ చూడటం, గంటల తరబడి ఫోన్లకు అతుక్కుపోవడం వల్ల స్క్రీన్ల నుంచి వచ్చే బ్లూ లైటింగ్ నేరుగా కళ్లపై పడుతోంది. దీనివల్ల మెదడులో నిద్రను ప్రేరేపించే 'మెలటోనిన్' అనే హార్మోన్ ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోతోంది. ఫలితంగా అర్ధరాత్రి దాటినా కంటికి కునుకు రావడం లేదని అంటున్నారు.కేవలం గ్యాడ్జెట్లు మాత్రమే కాదు.. మారుతున్న జీవనశైలి, విపరీతమైన ఒత్తిడి కూడా నిద్రను దూరం చేస్తున్నాయి. ఉద్యోగ, ఆర్థిక సమస్యలు, విద్యార్థుల్లో పరీక్షల ఒత్తిడి మెదడును ప్రశాంతంగా ఉండనివ్వడం లేదంటున్నారు. దానికి తోడు రాత్రి ఏడు గంటలు దాటిన తర్వాత కాఫీ, టీలు తాగడం, ఆల్కహాల్,



సిగరెట్ల వాడకం వంటి అలవాట్లు స్లీప్ సైకిల్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయంటున్నారు. నిద్రపోకపోతే ఏమవుతుందిలే అని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కంటినిండా నిద్ర లేకపోవడం వల్ల కేవలం అలసట మాత్రమే కాదు.. శరీరంలో అనేక ప్రమాదకరమైన మార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), గుండెపోటు వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. శారీరక సమస్యలతో పాటు మానసిక ఆరోగ్యం కూడా తీవ్రంగా దెబ్బతింటుంది. జీర్ణక్రియ మందగించడం, హార్మోన్ల అసమతుల్యత, విపరీతమైన కోపం, ఏకాగ్రత లోపించడం, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. క్రమంగా ఇది ఆందోళన (యాంగ్జైటీ), డిప్రెషన్‌కు దారితీస్తుందని మానసిక వైద్యులు స్పష్టం చేస్తున్నారు

## తెలంగాణలో ప్రతీ ఇంటికి ఇంటర్నెట్ రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ గ్రామాల్లో కూడా..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా టీ ఫైబర్ నెట్‌వర్క్ మాత్రమే ఉపయోగించాలి. దీని ద్వారానే ఇంటర్నెట్ సేవలు పొందాలి. ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా ఇంటర్నెట్ సేవలు పొందటానికి వీల్లేదు. ఈ మేరకు కీలక ఆదేశాలిచ్చారు.రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సచివాలయంలో టీ–ఫైబర్ పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సెప్టెంబర్ 1 నుంచి కేవలం టీ–ఫైబర్ నెట్‌వర్క్ ద్వారానే ఇంటర్నెట్ సేవలను వినియోగించేలా చర్యలు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతి కార్యాలయానికి కనెక్టివిటీ కల్పించాలని అధికారులకు ఆదేశించారు.ప్రైవేట్ ఇంటర్నెట్ బిల్లులకు చెక్ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రస్తుతం వినియోగిస్తున్న ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలకు సెప్టెంబర్ 1 తర్వాత ఎలాంటి బిల్లులు చెల్లించవద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నెట్‌వర్క్ వినియోగాన్ని పెంచి ఖర్చులను తగ్గించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు ఉపయోగిస్తున్న టీ–స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ–ఫైబర్‌కు బదిలీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. దీంతో ఒకే నెట్‌వర్క్ ద్వారా ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా నిర్వహించే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాంతానికి కూడా ప్రారంభ దశ నుంచే పూర్తి స్థాయి టీ–ఫైబర్ ఇంటర్నెట్ సదుపాయాలు కల్పించాలని మంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలను




దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఇంటింటికి ఇంటర్నెట్ లక్ష్యానికి వేగం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఇంటింటికి ఇంటర్నెట్" కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గిస్తూ ప్రతి కుటుంబానికి నాణ్యమైన ఇంటర్నెట్ సేవలు అందేలా టీ–ఫైబర్ విస్తరణను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, టీ–ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆచార్య బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



తెలంగాణ పత్రిక ఆగస్టు 04 కరీంనగర్ :

భారత స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ సమితి, యువభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. నగరంలోని 38వ డివిజన్ పరిధిలోని కేఎస్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం యోగ సాధకులకు ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రకృతి పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఔషధ మొక్కలు, యోగాభ్యాసం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవసాని సరస్వతి సత్యనారాయణ, కార్పొరేటర్లు మాసం గణేష్, తాటి ప్రభావతి, యోగ నిర్వాహకులు ముత్యాల రమేష్, యోగ కమిటీ సభ్యులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి భారత్ గ్యాస్‌లో హై అలర్ట్

తెలంగాణ పత్రిక, (ఆగస్టు 4) చర్లపల్లి:

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ చర్లపల్లిలోని భారత్ గ్యాస్ కీలక సంస్థలో ఈ రోజు పోలీసు అధికారులు సెక్యూరిటీ మాక్ డ్రిల్ నిర్వహించారు. అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు చేపట్టిన ఈ డ్రిల్‌లో భద్రతా ఏర్పాట్లు, రెస్పాన్స్ విధానం, సెక్యూరిటీ ప్రమాణాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. మాక్ డ్రిల్‌లో భాగంగా సంస్థ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కీలక ప్రాంతాల్లో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, సిబ్బంది అప్రమత్తత, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలను ప్రత్యక్షంగా సమీక్షించారు. అలాగే అత్యవసర ఘటనలు చోటుచేసుకున్న సమయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఎలా ఉండాలి, ఎంత వేగంగా స్పందించాలి అనే అంశాలపై కూడా సిబ్బందికి అవగాహన కల్పించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే ఈ మాక్ డ్రిల్ ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ.. "అప్రమత్తతే భద్రతకు మూలం" అని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు, కీలక సంస్థల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఇలాంటి సెక్యూరిటీ మాక్ డ్రిల్లులను తరచూ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# నకిలీ ఎరువుల వ్యాపారంపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు

-872 నకిలీ డీఏపీ ఎరువుల బ్యాగులు స్వాధీనం
-3 ఎఫ్ఐఆర్‌లు నమోదు, 7 మంది అరెస్టు
-రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే ఎరువులు కొనుగోలు చేయాలి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

తెలంగాణ పత్రిక ఆగస్టు 4 నాగర్ కర్నూల్ :

జిల్లాలోని రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందుబాటులో ఉండేలా చూడడమే జిల్లా యంత్రాంగం అత్యున్నత ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తెలిపారు. రైతులను మోసం చేస్తూ నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేస్తూ, మంగళవారం ఉదయం పత్రికా ప్రకటన విడుదల చేశారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇటీవలే నకిలీ డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) ఎరువులు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా పరిపాలన, వ్యవసాయ శాఖ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. బిజినపల్లి, తిమ్మాజిపేట, తాడూరు, కల్వకుర్తి మండలాల్లో నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో ప్రముఖ ఎరువుల కంపెనీల పేర్లతో నకిలీ లేబుళ్లు అతికించిన మొత్తం 872 డీఏపీ ఎరువుల బ్యాగులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ కేసులకు సంబంధించి బిజినపల్లి పోలీస్ స్టేషన్ (Cr. No.187/2026), తాడూరు పోలీస్ స్టేషన్ (Cr. No.96/2026), కల్వకుర్తి పోలీస్ స్టేషన్ (Cr. No.263/2026)లలో భారతీయ న్యాయ సంహిత (BNS), ట్రేడ్ మార్క్స్ చట్టం, ఎరువుల (నియంత్రణ) ఉత్తర్వులు--1985లోని సంబంధిత నిబంధనల కింద మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.నకిలీ ఎరువుల అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వ్యవహారంలో మొత్తం తొమ్మిది మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని, వారిలో ఏడుగురిని అరెస్టు చేయగా, పరారీలో ఉన్న మరో ఇద్దరిని పట్టుకునేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని తెలిపారు.స్వాధీనం చేసుకున్న ఎరువుల నమూనాలను రాష్ట్ర ఎఫ్‌సీఓ నాణ్యత నియంత్రణ ప్రయోగశాలకు పంపగా, రసాయన విశ్లేషణలో నత్రజని, భాస్వరం వంటి కీలక పోషక ప్రమాణాల్లో తీవ్ర లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దీంతో వాటిని అధికారికంగా నాన్–స్టాండర్డ్ / నకిలీ ఎరువులుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వెల్లడించారు. నిందితులపై నిత్యావసర వస్తువుల చట్టం--1955లోని సెక్షన్ 3, 7తో పాటు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా, నిత్యావసర వస్తువుల చట్టంలోని సెక్షన్ 6ఎ ప్రకారం స్వాధీనం చేసుకున్న ఆస్తులను జప్తు చేసే రెవెన్యూ ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ నాగర్ కర్నూలు జిల్లాలోని రైతులకు పలు సూచనలు చేశారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను తప్పనిసరిగా లైసెన్స్ పొందిన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (PACS), రైతు సేవా కేంద్రాలు వంటి అధికారిక విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలని సూచించారు.ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా అధికారిక బిల్లు లేదా రసీదు తీసుకోవాలని, బిల్లు లేని వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయవద్దని,గుర్తింపు లేని వ్యక్తులు, రిజిస్టర్ కాని వ్యాపారులు లేదా అనధికార రవాణా వాహనాల ద్వారా ఎరువులు విక్రయించినట్లయితే వాటిని కొనుగోలు చేయరాదని రైతులకు హెచ్చరించారు.



నకిలీ ఎరువుల విక్రయాలు, అనుమానాస్పద నిల్వలు లేదా అనధికార విక్రేతల గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.జిల్లాలో నకిలీ ఎరువుల అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా నిరంతరం కొనసాగుతుందని, రైతులను మోసం చేసే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

తెలంగాణ పత్రిక



## శంకర్ కుమార్తె అదితి కొత్త చిత్రం 'వన్స్ మోర్' ఆగస్టు 28న గ్రాండ్ రిలీజ్!

ప్రముఖ దర్శకుడు శంకర్ కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అదితి శంకర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'వన్స్ మోర్'. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ రొమాంటిక్ డ్రామా విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అర్జున్ దాస్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురానున్నట్టు వెల్లడించింది.విఘ్నేశ్ శ్రీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ప్రకటనతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మిలియన్ డాలర్ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని పంచుకుంది. "పండగ రోజు ఇదే. నిరీక్షణకు తెరపడి ప్రేమ మొదలయ్యే చోటు. మా ప్రేమ క్యాలెండర్‌లో ఇష్టమైన తేదీ దొరికింది. 'వన్స్ మోర్' ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది" అని పోస్ట్ చేసింది.ఈ సినిమాకు పలు ఆకర్షణలు ఉన్నాయి. ముఖ్యంగా, మలయాళంలో 'హృదయం', తెలుగులో 'హాయ్ నాన్న' వంటి చిత్రాలతో చార్ట్‌బస్టర్ ఆల్బమ్స్ అందించి సంచలనం సృష్టించిన ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్, ఈ సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన కొన్ని పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకుంటున్నాయి.అర్జున్ దాస్, అదితి శంకర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో మోడల్, నటి సోనా ఒలికల్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు అరవింద్ విశ్వనాథన్ సినిమా టోగ్రఫీ అందిస్తుండగా, నాష్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. రాజ్ కమల్ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మిలియన్ డాలర్ స్టూడియోస్ పతాకంపై యువరాజ్ గణేశన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హరీశ్ దురైరాజ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, విజయ్ ఎంపీ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.




## జ్యోతిక నాపై నమ్మకం ఉంచింది- అందుకే ఆ సాహసం చేశా: సూర్య



స్టార్ హీరో సూర్య తన 'కరుప్పు' సినిమా విడుదల సమయంలో ఎదుర్కొన్న తీవ్ర ఆర్థిక కష్టాల గురించి తాజాగా వెల్లడించారు. సినిమా విడుదలకు చివరి నిమిషంలో అదనపు రుణాలు తీసుకోవాల్సి వచ్చిందని, ఆ క్లిష్ట సమయంలో తన భార్య జ్యోతిక అండగా నిలబడిందని ఆయన తెలిపారు.ఆర్‌జే బాలాజీ దర్శకత్వంలో త్రిషతో కలిసి సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం 2026 మే 14న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని ఆర్థిక సమస్యల కారణంగా ఒకరోజు ఆలస్యమైంది. తమిళనాడులో పంపిణీకి సంబంధించిన లావాదేవీలు కొలిక్కి రాకపోవడంతో ఆ రోజు ఉదయం షోలు రద్దయ్యాయి. దీంతో సూర్య స్వయంగా రంగంలోకి దిగి, వ్యక్తిగతంగా భారీ మొత్తం చెల్లించడంతో పాటు అదనపు నిధులు సమకూర్చి మే 15న సినిమాను విడుదల చేశారు. అనేక అడ్డంకులను దాటుకుని విడుదలైన ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సంచలన విజయం నమోదు చేసింది.ఈ నేపథ్యంలో 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సూర్య ఆనాటి పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. "ఈ విషయంలో జ్యోతికకు థ్యాంక్స్ చెప్పాలి. అది చాలా పెద్ద ఆర్థిక భారం. చివరి నిమిషంలో నా మీద పడింది. నేను అదనపు రుణాలు తీసుకుంటున్నప్పుడు ఆమె నాపై నమ్మకం ఉంచింది. ఒకవేళ ఏదైనా తేడా వస్తే, కుటుంబంగా మేమంతా కష్టాలు పడాల్సి వచ్చేది. అయినా ఆమె నా నిర్ణయాన్ని నమ్మింది" అని సూర్య వివరించారు.అయితే, జ్యోతిక మాత్రం ఈ ప్రశంసను స్వీకరించలేదు. "ఈ క్రెడిట్ నేను తీసుకోను. ఇదంతా పూర్తిగా ఆయన కృషే. సినిమాను విజయవంతం చేయాలనే ఆయన ఔదార్యం వల్లే ఇది సాధ్యమైంది" అని ఆమె బదులిచ్చారు. ఈ విజయం వెనుక దర్శకుడు ఆర్‌జే బాలాజీ, ఇతర ఫైనాన్షియర్ల కృషి కూడా ఉందని సూర్య పేర్కొన్నారు.

## నా శరీరాన్ని యంత్రంలా చూశాను: గాయంపై స్పందించిన రష్మిక



ప్రముఖ నటి రష్మిక మందన్న ఇటీవల తాను షూటింగ్ లో గాయపడడంపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తాను నటిస్తున్న 'మైసా' సినిమాలోని ఓ డ్యాన్స్ సన్నివేశం చిత్రీకరిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, ప్రస్తుతం తాను కోలుకుంటున్నానని తెలిపారు. తన గాయం గురించి, విశ్రాంతి గురించి వివరిస్తూ సోమవారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. "గాయాలు చాలా బాధిస్తాయి. ఈ విషయం ఎవరికీ తెలియకూడదని నేను నిజంగా ఆశించాను. కానీ, ఇప్పుడు అందరికీ తెలిసింది. ఇన్ని రోజులు కనిపించనందుకు క్షమించండి. నేను మళ్ళీ వచ్చేశాను. ఇది జరిగి కొంతకాలం అయింది. వరుసగా ఇది నాకు మూడో గాయం. నా శరీరాన్ని యంత్రంలా కాకుండా, మనిషి శరీరంలా చూడటం నేను కచ్చితంగా నేర్చుకోవాలి" అని రష్మిక తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన గాయం తీవ్రతను వివరిస్తూ, "ఈ గాయం గురించి ఎలా చెప్పాలంటే.. మన తుంటికి, కాలికి మధ్య నాలుగు టెండన్లు ఉంటాయి. వాటిలో నా కుడి వైపు ఉన్న ఒక టెండన్ తెగిపోయింది. అది మళ్లీ అతుక్కుంటేనే నేను కాలు పైకి ఎత్తగలను. 'మైసా' సినిమాలోని డ్యాన్స్ షూట్‌లో ఇది జరిగింది. నేను ఇప్పటివరకు చేసిన చిత్రాల్లో ఇదే అత్యంత అగ్రెసివ్ ఫిల్మ్ అని చెప్పొచ్చు. కానీ కంగారు పడకండి. నొప్పి ఉన్నా భరించలేనిది ఏమీ కాదు" అని ఆమె వివరించారు. ఈ గాయాన్ని దేవుడు తనకు బలవంతంగా ఇచ్చిన సెలవుగా భావిస్తున్నానని రష్మిక పేర్కొన్నారు. "నాకు నేనైతే ఎప్పుడూ బ్రేక్ తీసుకోను కాబట్టి, దేవుడే ఈ రూపంలో నాకు విశ్రాంతి ఇచ్చాడనిపిస్తోంది. నాకు తగిలిన ఈ గాయాలన్నీ యాదృచ్ఛికంగా జరిగినవే. ఇది బలవంతపు సెలవు అయినా, నేనేమీ బాధపడటం లేదు. ఈ సమయంలో చాలా పజిల్స్ పూర్తి చేస్తున్నా. వాటిలో నేను ఇంత బాగా ఆడతానని నాకు తెలియదు" అని ఆమె తెలిపారు. వర్కవుట్లు చేయలేకపోవడంపై తన ఆందోళనను కూడా పంచుకున్నారు. "నేను వర్కవుట్లు, రన్నింగ్ బాగా చేయడం వల్లే ఫిట్‌గా ఉంటాను. ఇప్పుడు కొంతకాలం వాటికి దూరంగా ఉండాలి. వర్కవుట్ చేయలేకపోతే నేను తినడం మొదలుపెడతాను. స్వీట్స్ ఎక్కువగా తింటాను. దానివల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఇదే నా అప్‌డేట్. త్వరలోనే మళ్లీ మిమ్మల్ని కలుస్తాను. ఎవరూ కంగారు పడకండి" అంటూ తన అభిమానులకు భరోసా ఇచ్చారు.

## నీట్ నిరసనలు: నటి భూమి పెడ్నేకర్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో దుమారం

బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన నీట్-యూజీ 2026 నిరసనల్లో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి కొందరు వాడిన అసభ్య పదజాలంపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఈ దుమారానికి కారణమయ్యాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఒక వీడియోలో భూమి మాట్లాడుతూ.. నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని, అయితే ఆవేశంలో వాడే భాష సరిగా లేదని విమర్శించింది. "మన దేశ యువత మాట్లాడే పద్ధతి ఇది కాదు. దేశంలో అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి గురించి ఇలా మాట్లాడటం మన సంస్కృతి కాదు" అని ఆమె హితవు పలికింది. గౌరవప్రదమైన చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆమె అభిప్రాయపడింది. అయితే, భూమి పెడ్నేకర్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జులై 20న విద్యార్థులు శాంతియుతంగా పార్లమెంట్ వైపు మార్చ్ చేస్తుండగా, పోలీసులు వారిపై లాఠీఛార్జ్ చేసి, టియర్ గ్యాస్ ప్రయోగించిన ఘటనను ఆమె ప్రస్తావించకపోవడాన్ని చాలామంది తప్పుబట్టారు. "విద్యార్థులపై జరిగిన హింసను వదిలేసి, వారు వాడిన భాష గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?" అని ఒక నెటిజన్ ప్రశ్నించాడు. "ఏసీ కార్లలో కూర్చుని సలహాలు ఇవ్వడం చాలా సులభం" అని మరో యూజర్ కామెంట్ చేయగా.. "మంత్రులు అసభ్య పదజాలం వాడినప్పుడు కూడా ఇలాగే స్పందిస్తారా?" అని ఇంకొకరు నిలదీశారు. విద్యార్థులపై జరిగిన దాడి, వ్యవస్థలోని లోపాలు వంటి అసలు సమస్యలను పక్కదారి పట్టించి, కేవలం భాషపైనే దృష్టి పెట్టడం సరికాదని పలువురు విమర్శించారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143